హాల్ గంగాధర్‌ను పరామర్శించిన ఎంపీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల వైయస్సార్ సిపి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఆయన సోదరుడైన గంగిరెడ్డిని మంగళవారం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వారి సగృహ నందు పరామర్శించారు. హాల్ గంగాధర్ రెడ్డి, ఆయన సోదరుడు గంగిరెడ్డి ఇటీవల వేముల మండలం గొందిపల్లె గ్రామ సమీపంలో కారు ప్రమాదంలో గాయపడిన విషయం విధితమే. అయితే ఈ విషయం తెలుసుకున్న విషయంఎంపీ అవినాష్ రెడ్డి మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి గంగాధర్ రెడ్డిని ,గంగిరెడ్డిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని దేవుడు ఉన్నాడని మీరు మీరుఅధైర్పడవద్దని అండగా మేమున్నామని ఎంపీ అవినాష్

రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. దేవుని దయవల్ల ఎలాంటి ప్రమాదం జరగలేదని, బాగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇంటి వెంట పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 15 అక్టోబర్ 2025 | 8 పేజీలు

స్థాయి లేని వైద్యం.. గాల్లో ప్రాణం

ఒక చికిత్స చేయాలంటే పడక, రెండు కుర్చీలు, థర్మామీటర్, స్టెతస్కోప్ ఉంటే చాలు నియోజకవర్గంలో ఆర్ఎంపీలు కొందరు వైద్యుల అవతారం ఎత్తుతున్నారు. వాస్తవానికి వారు ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉంది. అన్ని జబ్బులకు వైద్యం చేసేస్తామంటూ స్థాయికి మించి ప్రవర్తిస్తూ పలువురు ప్రాణాలను గాల్లో కలిపేస్తున్నారు. సింహాద్రిపురంలో ఒక ఆర్ఎంపి డాక్టరు గతంలో ఇద్దరు ముగ్గురు ప్రాణాలు తీసిన ఘటన కూడా లేకపోలేదు. బలపనూరులో ఎక్కువ డోస్ ఇచ్చి రోగులు ఇబ్బంది పడిన ఘటనలు కూడా ఉన్నాయి. విశాలాంధ్ర-సింహాద్రిపురం.



..మిగతా 2లో

డాక్టర్లూ.. నిర్లక్ష్యం వొద్దు!

- కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఓబులవారిపల్లి మండలంలోని కస్తూరిబా స్కూల్‌ను హాస్టల్ ను మంగళవారం జిల్లా కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం వసతులపైన విద్యార్థులకు అందుతున్న విద్యాభ్యాసంపై విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. విద్యార్థుల విద్యాభ్యాసంపై భోజనంపై, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని హాస్టల్ సిబ్బందిని, ఉపాధ్యాయులను ఆదేశించారు.పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.బి కమ్మపల్లి ఏరియాలో వ్యవసాయ భూములను పరిశీలించి బొప్పాయి, మామిడి రైతులతో మాట్లాడి ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రైల్వేకోడూరు ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆస్పత్రిలో స్టాప్ తక్కువ ఉన్నారని గైనకాలజిస్ట్ లేరని, ఆక్సిజన్ ప్లాంట్ లేదని సూపరింటెండెంట్ డాక్టర్ బ్రహ్మకుమారి కలెక్టర్ దృష్టికి తీసుకు పోయారు.

..మిగతా 2లో

కలాం.. నీకు సలాం

- కలలు నిదురలో కనిపించేవికావు.. నిదురపోనీయనివే నిజమైన స్వప్నాలు
- భారత మాజీ రాష్ట్రపతి ప్రేరణాత్మక సూక్తి
- నేడు అణు పితామహుడు అబ్దుల్ కలామ్ జయంతి

కలలు నిదురలో కనిపించేవికావని నిరుపోనాయనివే నిజమైన స్వప్నాలు అన్నారు ఇది భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ ప్రేరణాత్మక సూక్తి, అంతేకాదు మంచితనానికి ఒక మంచి మనసు ఉండాలి.. ఆ మనసు మనదే కావాలి అని కూడా అన్నారు. అబ్దుల్‌కలామ్ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం..

విశాలాంధ్ర-పులివెందుల.

భారతదేశ చరిత్రలో ఒక శతాబ్దం మలుపు తీసిన వ్యక్తిగా నిలిచిపోయారు డాక్టర్ అవుల్ పకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం. అక్టోబర్ 15, 1931న తమిళనాడులోని రామేశ్వరంలో పేద కుటుంబంలో జన్మించిన ఈ మహానుభావుడు విద్యా మార్గాన్ని ఆయుధంగా తీసుకొని విజ్ఞాన యుగాన్ని సృష్టించారు. "స్వప్నాలు నిద్రలో కనిపించేవి కావుబీ నిద్రపోనీయనివే నిజమైన స్వప్నాలు" అని ఆయన చెప్పిన మాటలు కోట్లాది భారతీయ యువతను కలల దిశగా నడిపించాయి. భారత రక్షణ రంగంలో మార్గదర్శకుడైన కలాం గారు "అగ్ని", "ప్రథ్వీ" వంటి క్షిపణి ప్రాజెక్టులను విజయవంతం చేశారు. అందుకే ఆయనకు "మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా" అనే బిరుదు దక్కింది. విజ్ఞాన శాస్త్రం ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమని ఆయన నమ్మకం.

2002 నుండి 2007 వరకు భారత రాష్ట్రపతిగా వ్యవహరించిన ఆయన, రాజ్యాంగ పరంగా ఉన్న అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ ఎప్పుడూ సాధారణ మనిషిలానే ఉండేవారు. విద్యార్థులతో మాట్లాడటం, వారిని ప్రేరేపించడం ఆయనకు ఇష్టమైన పని. ఆయన ప్రసంగాలు, పుస్తకాలు, ఆలోచనలు నేటికీ యువతలో ఆత్మవిశ్వాసం నింపుతున్నాయి. "ఇండియా 2020" అనే ఆయన దృష్టిపత్రం, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే మార్గదర్శక గ్రంథంగా నిలిచింది. 2015లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (షిల్లాంగ్)లో ఉపన్యాసం ఇస్తూ హఠాత్తుగా మరణించిన కలాం జీవితాంతం విద్యార్థుల మధ్యే ఉన్నారు. ఈరోజు ఆయన జయంతి సందర్భంగా భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచం మొత్తం ఆయనను ప్రేమతో స్మరిస్తోంది. సాంకేతికతతో మమేకమై, ఆధ్యాత్మికతతో నిలిచిన కలాం గారి జీవితం ప్రతీ భారతీయ యువకుడికి ఆదర్శం

అబ్దుల్ కలాం ప్రేరణాత్మక సూక్తులు

అబ్దుల్‌కలామ్ ప్రేరణాత్మక సూక్తులు ఇలావున్నాయి. స్వప్నాలు నిద్రలో కనిపించేవి కావు, నిద్రపోనీయనివే నిజమైన స్వప్నాలు.. "యువతలోని అగ్ని దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. ఆ అగ్నిని ఆరనీయొద్దు."మీ లక్ష్యం ఎవరూ గుర్తించలేనంత ఎత్తులో ఉంచుకోండి, దానిని సాధించేందుకు ప్రతీ రోజు కృషి చేయండి. విఫలమవ్వడం అంటే అంతిమం కాదు అది మరొక సారి మంచి మార్గంలో ప్రయత్నించమని సూచన." "పుస్తకాలు మనకు కొత్త ప్రపంచాన్ని చూపిస్తాయి, వాటిని మన మిత్రులుగా చేసుకోండి. "దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతను తెలుసుకోవాలి." "చిన్నగా ఆలోచించడం పాపం కాదు, కానీ పెద్దగా ఆలోచించడం మానేయడం తప్పు." త ప్రేరణాత్మక సూక్తులను నేడి యువత ఆదర్శంగా తీసుకోవాలి.

కాలుష్య నియంత్రణకు పటిష్ట చర్యలు

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయు కాలుష్య నియంత్రణ అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు దేశంలోని వాయుకాలుష్యం కలిగిన 132 నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్ధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినదన్నారు.

..మిగతా 2లో

స్థాయి లేని వైద్యం.. గాల్లో ప్రాణం

మొదటి పేజీ తరువాయి

వాస్తవానికి ఆర్ఎంపీలు, పీఎంపీలు కొన్ని పరిమితులకు లోబడి ప్రథమ చికిత్స మాత్ర మే చేసి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాల్సి ఉంటుంది. కానీ కొందరు ఆర్ఎంపీలు ఆపరేషన్ మినహా అన్ని చికిత్స లు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. వేల రూపాయలు దండుకొని రెండు మూడు రో జుల తర్వాత రోగం నయం కాకుంటే ప్రై వేట్ ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నారు. వందల సంఖ్యలో ఆర్ఎంపీల చికిత్స నిలయాలు ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీ నిర్వహణలో లైసెన్స్ కలిగిన మెడిక ల్ దుకాణాలను మాత్రమే ఔషధాలను విక్ర యియించాల్సి ఉంది. ఆర్ఎంపీలకు సైతం విక్రయిస్తున్నారు. తనిఖీలు చేపడితే నిబంధ నలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పదుల సంఖ్యలో ఏజెంట్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఆర్ఎంపీల అసోసి యేషన్ సభ్యులు ప్రజాప్రతినిధులతో ఒత్తిళ్లు తెప్పిస్తున్నందంతో వైద్య ఆరోగ్యశాఖ అధికా రులు తనిఖీలకు వెనుకడుగు వేస్తున్నారని భోగట్టా. ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు ఏ దైనా సంఘటన జరిగినప్పుడు తనిఖీలు చేపట్టి మామ అనిపిస్తున్నారని విమర్శలు న్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధి కారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్న ఆర్ఎంపీ డాక్టర్ల పైన చర్యలు తీసుకో వాలని పలువురు కోరుతున్నారు.

సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కర్నూలు సమీపం లోని నన్నూరు రంగ మయూరి గ్రీన్ హిల్స్ ప్రాంగణంలో రేపు (గురువారం) జరుగు సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ బహి రంగ సభ ఏర్పాట్లను జమ్మలమడుగు అసె ంబ్లీనియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి మంగళ వారం పరిశీలించారు. కార్యక్రమంలో ప్ర ధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన నున్న నేపథ్యంలో ప్రతిష్ఠ ఏర్పాట్లు జరుగు చున్నాయి. ఈ సందర్భం గా సభా ఏర్పాట్ల పై ఆదినారాయణ రెడ్డి పలు సూచనలు చేశారు.

ముమ్మరంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-కడప: నాగార్జున మహిళ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యూనిట్-1 నుంచి 47 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఫకీర్ పల్లెలో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ. విజయ్ కుమార్ ఫకీర్ పల్లె గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఆరోగ్య జాగ్రత్తల గురించి వివరించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు, మొదట నాగార్జున డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఫకీర్ పల్లికి వెళ్లి ముమ్మర సేవా కార్యక్రమాలను చేపట్టారు.

పారిశుద్ధ్యం తొలగింపు చర్యలు ఎన్నడో!

విశాలాంధ్ర-సిద్ధవటం: పారిశుద్ధ్యం నిల్వతో దుర్వాసన వెదజల్లుతూ విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని కాలనీ వాసులు తెలిపారు. మండలం లోని వం తాటి పల్లె గ్రామంలోని నిత్య పూజేశ్వర కాలనీ సమీప ప్రాంతంలో పారిశుద్ధం లోపం వల్ల దుర్వాసన మొదలై అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆ ప్రాంతవాసులు మంగళవారం తెలిపారు. తొలగింపు చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కరీముల్లా వివరణ కోరగా నిత్య పూజేశ్వర కాలనీ సమీపాన ఉన్న పారిశుద్ధ్యాన్ని తొలగింపు చర్యలు చేపట్టి అబిట్, బ్లీచింగ్ పిచికారి చేయిస్తామన్నారు.

పర్యవేక్షణ లేని పశువైద్యశాల ఏడి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలో ఏ ఒక్క పశు వైద్యశాలలో కూడా డాక్టర్లు అం దుబాటులో లేరని మండలంలోని వెటర్నరీ డా క్టర్లపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్ల పల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళ వారం బ్రహ్మంగారిమఠం మండలంలోని పెద్ది రాజుపల్లె, బ్రహ్మంగారిమఠం పశువైద్యశాల లతో పాటు గ్రామ సచివాలయాలను సంద ర్శించడం జరిగింది. గ్రామ సచివాలయాలలో మరియు పశువైద్యశాలలో వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని పశు వైద్య శాల జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే వెటర్నరీ డాక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పశువైద్యశాలకు విధులకు హాజరు కావడం లేదని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్తులు వెటర్నరీ డాక్టర్లను మరియు పశువైద్య శాల సభార్డినేట్ లను ఎందుకు మీరు పశు వైద్యశాలలకు రావడం లేదు మరియు మాకు సకాలంలో మూగజీవాలకు సరైన వైద్యం అందించడం లేదు అని అడిగితే రాష్ట్రవ్య ప్తంగా ఏ ఒక్క వెటర్నరీ డాక్టర్ కూడా సక్ర మంగా విధులకు వెళ్లడు అలాంటప్పుడు మే ము కూడా మాకు ఇష్టం వచ్చినప్పుడు వస్తా ము. లేదంటే రాము అనే నిర్లక్ష్యపు సమా ధానం కొంతమంది వెటర్నరీ డాక్టర్లు గ్రామ స్తులుతో అనడంతో వారు వారి సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక మూగజీవా లకు సరైన సమయంలో వైద్యం అందించలేక గొర్రెలు మేకలు, పశువులు చనిపోతున్నాయని గ్రామస్తులు అన్నారని ఆయన పేర్కొన్నారు. పెద్దిరాజు పల్లె పశువైద్యశాలలో 8 మంది పశువైద్యశాల సిబ్బంది ఉంటే కనీసం ఒక్కరు

కూడా తరచుగా విధులకు హాజరైన దాఖలాలు లేవని తెలిపారు. అదేవిధంగా పలుగురాళ్లపల్లె, గొడ్లవీడు పశువైద్యశాలల పరిధిలో కూడా అదే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. పరిశీలన చేయాల్సిన ఉన్నత అధికారులు ఎందుకు తమ పరిధిలోని పశువైద్యశాలలను సందర్శించడం లేదని ఆయన ప్రశ్నించారు. బ్రహ్మంగారిమఠం మండలంలో ఏడి గారి నిర్లక్ష్యం వలన ఏ ఒక్క వెటర్నరీ డాక్టర్ కూడా విధులకు తరచుగా హాజరు కావడంలేదని ఆయన పేర్కొన్నారు. ఏడి తరచుగా ఉంటున్న పశువైద్యశాలలో సైతం బోర్డు ఇంతవరకు మార్చలేదనీ ఈ బోర్డు ను చూస్తేనే ఏడి గారి నిర్లక్ష్యం ఎంతుందో ప్రత్యక్షంగా కనబడు తుందని ఆయన అన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గారు ఏడి గారిపై చర్యలు తీసుకొని విధులకు సక్రమంగా హాజరవని పెద్దరాజుపల్లె వెటర్నరీ డాక్టర్ మరియు సిబ్బంది పై అదేవిధంగా మిగతా 9 సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ల పై చర్యలు తీసుకొని విధులనుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పెద్దులపల్లి మల్లేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి సోమిరెడ్డిపల్లి నారాయణ లో పాల్గొన్నారు.

డాక్టర్లూ.. నిర్లక్ష్యం వొద్దు!

మొదటి పేజీ తరువాయి

ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుకు 90 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది, ప్రభుత్వం ద ృష్టికి తీసుకుపోతానని కలెక్టర్ పేర్కొన్నారు. స్టాఫ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆసు పత్రిలోచికిత్స పొందుతున్న పేషంట్లతో మా ట్లాడారు. కోడూరు చిట్వేలి డబుల్ రోడ్డు ప నులను పరిశీలించారు. రోడ్డు పనులలో జా ప్యం లేకుండా ప్రజలు అసౌకర్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత సి బ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, డిసి హెచ్ఎస్ ఆంజనేయులు, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపా నంద రెడ్డి తనయులు యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి, డాక్టర్ సాయికు మార్, ఆర్ అండ్ బి డిఇఇ జయ ప్రకాష్, ఏఈ, ఓబులవారిపల్లి తహశీల్దార్ యామిని, ఆర్డబ్ల్యూ మల్లికార్జున్ రెడ్డి, రైల్వే కోడూరు డిప్యూటీ తహశీల్దార్లు గల్లా రమణ, మానస, విఆర్ఓ ఈశ్వరయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, కోడూరు ఆసుపత్రి సిబ్బంది తదితరులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణకు పటిష్ట చర్యలు

మొదటి పేజీ తరువాయి

వాటిలో కడప నగరం ఒకటని, ఈ ప్రాంతం లో వాయు కాలుష్యం వ్యాపించడంపై మూల కారణాలు తెలుసుకుని, వాటిని నియంత్రిం చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగం గా కాలుష్య నియంత్రణకు నగరంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చాలని, వాహనాల ద్వారా కాలుష్యం వ్యాపిం చకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరం లో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ముఖ్య మైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల లో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలకు స్వచ్ఛమై న గాలిని అందించాల్సిన బాధ్యత అధికారు లపై ఉందన్నారు. వాయు కాలుష్య నియంత్ర పై తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు కూడా అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాంలో భాగంగా (ఎన్ఎపి)కడపకు నగరానికి నిధులు కేటాయించడం జరిగింద న్నారు. ఈ నిధులతో కడప మున్సిపల్ కార్పొరేషన్లో చేపట్టిన వివిధ పనుల పురో గతిపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిం చారు. పెండింగ్లో సీసీ రోడ్లు, ప్లాంటేషన్ త దితర పనులను త్వరితగతిన పూర్తి చేయా లన్నారు.కడప నగరంలో వాయు కాలుష్య పర్యవేక్షణకు ఆరు ఆపరేటింగ్ స్టేషన్లు పని చేస్తున్నాయని తెలిపారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం 2019 సం ప్రకారం వాయు కాలు ష్యాన్ని 20%నుంచి 30%శాతం తగ్గించా లని లక్ష్యంగా నిర్దేశించగా 2024 సంవత్స రానికి సంబంధించి 28%, 2025 సం అక్టో బర్ వరకు 21 శాతం సాధించామని తెలి పారు. ఈ కార్యక్రమం అనంతరం కడప కా లుష్య నియంత్రణ బోర్డ్ ఆధ్వర్యంలో రూ పొందించిన దీవాలి ఎకో ఫ్రెండ్లీ గిఫ్ట్ పోస్ట ర్స్ను కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, పర్యావరణ ఇంజనీరింగ్ అధికారి సుధా కురుభ, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

- సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని డి. నేలటూరు ఎస్సీ కాలనీలో చెరువు నీరు చేరి ఆ కాలనీప్రజలు నివసించేందుకు ఇబ్బందిగా ఉందని సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.... మండలంలోని దిగువ నెలటూరు ఎస్సీ కాలనీకి పై భాగాన తాతప్ప చెరువు ఉండటం వలన చెరువులో నీళ్లు ఉంటే చెరువు క్రింద ఉన్న ఎస్సీ కాలనీలోకి నీరు ఊటగా వచ్చి ఇళ్లకు ఇబ్బందికరంగా ఉందని ప్రజలు నివసించేందుకు ఇబ్బంది పడుతూ ఊట నీరు ఇళ్లలోకి సైతం ప్రవేశించడంతో బేస్మెంట్ పూర్తిగా దెబ్బతిని కూలిపోయే ప్రమాదం ఉందని ఎప్పుడు కూలిపోతాయో తెలియక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, అదేవిధంగా ఆ మురికి నీరు దోమలతో కాలనీవాసులు చిన్నపిల్లలు వృద్ధులు సైతం విషజ్వరాలు రోగాలతో ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు.

కోటి సంతకాలుకు బదులు రామ కోటి వ్రాసుకోండి..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కోటిసంతకాలు సేకరణ కు బదులు కోటి సార్లు రామ కోటి వ్రాసుకొండిచేసిన పాపాలు పోతాయిఅని పి పి పి విధానం కు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం చేస్తున్న వైయస్సార్ పార్టీ నాయకులకు ఈ సందర్భంగా సవాల్ విసిరిన తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి తరఫున నేను అడిగే ప్రశ్నలకు వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ జీ.ఓ.నెం: 107, 108,133లను విడుదల చేసింది జగన్ ప్రభుత్వం కాదా ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చుపెట్టలేదన్నారు. ఖర్చుచేసిన రూ.1550కో ట్లు మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వ నిధులు మాత్రమే కాదా నాలుగేళ్ల జగన్ పాలనలో నిర్మాణాలు పూర్తి అయింది. కేవలం 18 శాతం మాత్రమే కాదా ఈ తీరులో కూటమి ప్రభుత్వం పనిచేస్తే 17 కాలేజీల నిర్మాణాలు పూర్తి కావడా నికి 15 ఏళ్ల పడుతుందనేది వాస్తవం కాదా అని ప్రశ్నిం చారు మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్లు గడిస్తే 17 50 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం లేదా? అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా జగన్ ప్రభుత్వ విధానం కన్నా కూటమి ప్రభుత్వ పీపీపీ విధానం వల్ల మన రాష్ట్ర విద్యార్థులకు ప్ర భుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయనేది నిజం కాదా అలాగే ప్రైవేట్ కోటాలో కూడా మరో 110 సీట్లు పెరిగి మొత్తం 220 సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు అద నంగా వస్తాయనేది వాస్తవం కాద అన్నారు.పీపీపీ పద్ధతి లో కూడా ఇప్పటిలాగే 50శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ కోటాలోనే భర్తీ చేస్తారనేది నిజం కాదా ప్రభుత్వ ఫీజు మాత్రమే ఉంటుందనేది వాస్తవం కాదా పీపీపీ విధానంలో అయితే రాబోయే రెండేళ్లలో కాలేజీల నిర్మాణాలు జరిగి అందులో 1750 సీట్లు త్వరగా మన విద్యార్థులు పొందు తారు అనేది నిజం అన్నారు. కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలో నిర్మిస్తున్నది నిజం కాదా అలాగే అనేక రాష్ట్రాల్లో పీపీపీ విధానం జరుగుతుంది కద అన్నారు. గత చంద్రబాబు పాలనలో జేగురుపాడు విద్యుత్ సెట్లు పీపీపీ విధానంలో నిర్మించారు, 33 ఏళ్ల పూర్తి అయినందున అది నేడు ప్రభుత్వ పరమైంది నిజం కాదా గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వ కాదా? విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్ కాదా జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటుంది వాస్తవం కాద అని ప్రశ్నించారు. ఉన్న కొద్దిపాటినిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే సంక్షేమపథకాలకు కోతలు పడవా ఉద్యోగులకు జీతాలు చెల్లించని స్థితి రాదా రోడ్లు వేయలేని స్థితి రాదా ఇలా దెబ్బతీయాలనే కదా జగన్ కుట్ర చేస్తున్నది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని అసత్య ఆరోపణలు చేసినప్పటికీ ప్రజలు నమ్మరని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏది అవసరమో అది చేసేందుకు సిద్ధంగా ఉందని జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలని తెలుసుకోవాలని అన్నారు.

LOSS OF PASSPORT

Nandimandalam Khalandar S/O N.Mahaboob Saheb R/O Vasanthapeta Proddatur Town & Mandal YSRKadapa Dist AP. I lost my daughter original passport (No: J02319 28) her name as Nandi mandalam RIDA FATIMA. If any one found please Contact this No: 9949056130.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్‌టిపిపి) ప్రధాన ద్వారం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 2022లోని బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై విజయవాడలో గత రెండు రోజుల క్రితం జరిగిన చర్చలు విఫలం కావడంతో నేటి నుండి నిరవధిక సమ్మె చేపట్ట నున్నట్లు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ప్రకటించారు.

పంచాయతీ విభజన కొరకై గ్రామసభ ఏర్పాటు

- మండల విస్తరణ అధికారి మెహతాజ్ యాస్మిన్

విశాలాంధ్ర-సిద్ధవటం: ఏపీ రాష్ట్రం విడిపోయి రాష్ట్రాలు అభివృద్ధి చెందక వనరులు, నీటి జలాశయాలు విద్యుత్, వంటి సమస్యలతో రెండు తెలుగు రాష్ట్రాలు సమస్యలతో సతమతం అవుతున్న సమస్యలు పరిష్కారం కాలేక రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలతో అవస్థలు పడుతూ రాష్ట్రాలు అభివృద్ధి చెందక సతమవుతూ అవస్థలు పడుతూరెండు ఏపీ తెలంగాణ, రాష్ట్రాల మధ్యసమస్యలు పరిష్కారం కాలేక ఇబ్బంది పడుతుంటే మండలంలోని, టక్కోలి గ్రామ సచివాలయంలో పంచాయతీ విభజన కొరకై గ్రామ సర్పంచ్ పోలు బోయిన లక్ష్మీదేవి అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు గత ఏడాది డిసెంబర్ 23 తేదీన రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కు,టక్కోలి గ్రామం ఎస్సీ కాలనీ నివాసుడైన బాలసుబ్రమణ్యం అనే వ్యక్తి టక్కోలి,, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ కలసి ఒక గ్రామ పంచాయతీ ఖాజీ పల్లె, దేగనవారి పల్లి, పాతటక్కోలి గ్రామాలు కలిసి రెండు పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేయడంలో ప్రజా ఆమోదంకొరకై గ్రామసభ ఏర్పాటు చేయగా గ్రామాలు కలిసి ఉండాలని 63మంది, విభజన జరగాలని ముగ్గురు సంతకాల అభిప్రాయ సేకరణలో తెలిపారు మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాలతో కడప డిపిఓ ఉత్తర్వుల మేరకు గ్రామాల విభజన కొరకై బాలసుబ్రమణ్యం వ్యక్తి ఫిర్యాదు మేరకు అభిప్రాయ సేకరణ సేకరించామని ఉన్న అధికారులకు నివేదిక పంపిస్తామన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ఎస్సై మహమ్మద్ రఫీ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు సర్పంచ్ లక్ష్మీదేవి, పంచాయతీ సెక్రెటరీ రామలింగారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బమ్మ, టిడిపి పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి శంకర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, కూటమినేత నిమ్మకాయల జగన్మోహన్ రెడ్డి, సాంబశివా రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

దోమల నివారణకు ఫాగింగ్

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని చెన్నారెడ్డికాలనీ, ఎస్సీ కాలనీలో మంగళవారం దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. దోమల కారణంగా విషజ్వరాలు ఎక్కువ కావడంతో ఈ జ్వరాల నుంచి ఉపశమనం కలిగించేందుకు మున్సిపల్ కమిషనరు రాముడు ఆదేశాల మేరకు ఫాగింగ్ చేపట్టినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టరు కృష్ణారెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

సిపిఆర్‌పై అవగాహన ఆవశ్యకం

విశాలాంధ్ర-వేంపల్లి: సిపిఆర్‌పై అవగాహన ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర అన్నారు. తాళ్లపల్లి పిహెచ్సి వైద్య సిబ్బంది సహకారంతో, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవి సిహెచ్ఓ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో కలిగే మార్పులు, సరైన వ్యాయామం లేకపోవటం వలన ఎక్కువమంది గుండెపోటుకు గురవుతున్నారని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి వంద మరణాలలో 10మంది గుండెపోటుతో మరణిస్తున్నారని, గుండెపోటు వచ్చినప్పుడు వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని తెలియజేశారు. అదేవిధంగా సిపిఆర్ విధానాన్ని వివరించి, విద్యార్థుల చేత చేయించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, అంగన్వాడి ఆయా వెంకట రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థినులకు వక్తృత్వ పోటీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా, బేటీ బచావో, బేటీ పడావో వంటి పథకాల ద్వారా యువతులను ప్రోత్సహిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక ఆర్ట్స్ కాలేజీలో ఎల్ఐసి శ్రామిక మహిళా విభాగం, మహిళా సాధికార విభాగం నిర్వహించిన వక్తృత్వ పోటీలను ఆయన ప్రారంభించారు. యువతులు చదువు, నైపుణ్యాలు, ఆరోగ్యంపై దృష్టి పెట్టి, శ్రమతో ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు. డా.సులోచన, డా.వై. సావిత్రి మాట్లాడుతూ, ఒక మహిళ ఎదిగితే ఒక తరం ఎదుగుతుందని అన్నారు. ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి, మహిళా కన్వీనర్ వసుప్రద తెలిపిన వివరాల ప్రకారం, ఈ కార్యక్రమం ఎఐఐఇఎ ప్లాటినం జూబ్లీలో భాగం కాగా, విజేతలకు ఈనెల 18న కడపలో జరిగే శ్రామిక మహిళా సదస్సులో బహుమతులు అందజేస్తారు. "చదువుకున్న యువతుల ముందున్న అవకాశాలు సవాళ్లు" అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో సయ్యద్ తహసీన్, ఖుషి మహమ్మద్, సాలిక మొదటి మూడు స్థానాలు సాధించగా, సమీనా, మహేశ్వరీ, భాగ్యలక్ష్మి కన్సోలేషన్ బహుమతులు పొందారు. అధ్యాపకులు కల్పన, అనిత, షాహిన్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఎల్ఐసి యూనియన్ తరపున రాజు, శ్రీవాణి, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

ఫోక్స్ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-వల్లూరు: ఫోక్స్ చట్టంపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని పిల్లలపై వేధింపులు క్షమించరాని నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారిని భారతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా లింగ వివక్షత, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నివారణ చట్టంపై బచావో, బేటి పడావో, ఫోక్స్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలికలు సమానత్వం విద్యా, ఉద్యోగం, లింగ వివక్షత మొదలగు అంశాలు నందు వారి హక్కులను సాధించుకునేందుకు తద్వారా సమాజంలో మెరుగైన జీవన పరమాణాలు మెరుగుపరచు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించుటలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంగల్ రెడ్డి, జయప్రకాష్, లీగల్ అధికారి పాళేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, సూపర్వైజర్ మమత, సుధాకర్ ,రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల పంపిణీ

విశాలాంధ్ర-లింగాల: మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ జెడీ చంద్ర నాయక్ సందర్శించారు. గ్రామ రైతులతో ముచ్చటించి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. శెనగ పంట సాగు చేసే రైతులకు డీఏపీ ఎరువులను పంపిణీ చేశారు. రైతుల కోసం త్వరలోనే శెనగ విత్తన రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందని, విత్తన నిధులు చెల్లింపు కోసం తప్పనిసరిగా క్యూ ఆర్కోడ్ ద్వారా ఆన్లైన్ పద్ధతినే ఉపయోగించాలని సూచించారు. ఈ నెల చివరి వరకు శెనగ విత్తనాలు వేయవచ్చని రైతులకు తెలియజేశారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన ప్రతి పంటతో పాటు బీడు భూములను కూడా క్రాప్ బుకింగ్‌లో నమోదు చేయాలని, ఈ నెల 25వ తేదీలోపు ల్యాండ్ పార్సిల్ నమోదు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంట బీమా, సున్నా వడ్డీ రుణాలు, మద్దతు ధర వంటి ప్రభుత్వ పథకాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్, రైతు సేవా కేంద్ర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రాయితీ శనగల పంపిణీకి రంగం సిద్ధం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: రబీ సీజన్ బుడ్డశనగ పంట సాగుకు సిద్ధపడుతున్న రైతులకు తమ పొలాల్లో విత్తుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న శనగలను వెంటనే పంపిణీచాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంటనే విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకుంటానని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు సమాచారం. పంపిణీ ఆలస్యం జరిగితే కర్షకులు బహిరంగ మార్కెట్లో అధిక ధరతో శనగలను కొనుగోలు చేయాల్సి వస్తుందని తద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఆది కలెక్టరుకు గుర్తు చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా ప్రభుత్వ ఆశయం కూడా నీరు కారే ప్రమాదం ఉన్నట్లు ఎమ్మెల్యే ఆది కలెక్టర్‌కు వివరించినట్లు సమాచారం. ఎమ్మెల్యే మాటలను సావధానంగా ఆలకించిన కలెక్టర్ శ్రీధర్ ఆ మేరకు వెంటనే శనగల పంపిణీ ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేసినట్లు తెలిసింది.

సోషల్ మీడియాలో అప్రమత్తంగా వ్యవహరించండి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జక్రియ బేగం ఆధ్వర్యంలో ఎంఈఓ రవీంద్ర నాయక్ ఆర్థిక అక్షరాస్యతపై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. దేశ భవిష్యత్ ప్రణాళికలు రూపకల్పనలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పిల్లలు పాఠశాల స్థాయి నుండి నానాటికి పెరుగుతున్న సైబర్ నేరాలపై ఆర్థిక మోసాలపై చక్కటి అవగాహన కలిగి ఉండాలని వారు పేర్కొన్నారు. వివిధ యాప్ల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జన సురక్ష పీఎం విశ్వకర్మ యువజన ముద్ర లాంటి పథకాలు సద్వినియోగం చేసుకునేటప్పుడు చక్కటి అవగాహన కలిగి ఉండాలని ఎవరికి ఓటిపిలు చెప్పకూడదని వాట్సాప్ ఫిగర్లను ఓపెన్ చేయరాదని అపరిచిత వ్యక్తులతో వాట్సాప్ చాటింగ్‌లు చేయరాదని పిల్లలకు అవగాహన కల్పించారు.

నల్లబ్యాడ్జీలతో వైద్య సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-వేంపల్లి: గత 15రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి తాళ్ళపల్లి పీహెచ్సీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. పీహెచ్సీ సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వము వెంటనే స్పందించి వైద్యుల సమస్యలను, అలాగే వైద్యారోగ్య శాఖలో ఉన్న దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వైద్యులు గ్రామీణ, దూరప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులతో సేవలు అందిస్తున్నప్పటికీ, వారికి సరైన గుర్తింపు, ప్రోత్సాహం లభించకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం వైద్యుల హక్కులను గౌరవించి, ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పీహెచ్సీ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

కూటమి ప్రభుత్వం చొరవతోనే పన్నుల తగ్గింపు: జడ్పీటిసి

విశాలాంధ్ర-పులివెందుల: కూటమి ప్రభుత్వం చొరవతోనే పనులు తగ్గాయని జడ్పీటిసి మా రెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో మంగళవారం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో సూపర్ జీఎస్టీ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది కేవలం పన్ను తగ్గింపు కాదని ప్రజల జీవితాలలో ఆనందాన్ని నింపే గొప్ప సంకల్పం అన్నారు. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా సామాన్యుడికి లబ్ధి చేకూర్చేలా పన్నుల వ్యవస్థను సరళీకృతం చేసి నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ రూపొందించిన జిఎస్టి సంస్కరణలు అందరికీ ఆదర్శం అన్నారు. ఈ జీఎస్టీ సంస్కరణలను ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీ దార్శనికతను రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తున్నారని వెల్లడించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రయోజనాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి చేరడం చారిత్రాత్మకమన్నారు. కూటమి ప్రభుత్వం కృషి వల్ల నిత్యావసరాలు గృహోపకరణాలపై పన్నులు తగ్గడం వల్ల పెద్ద మొత్తంలో డబ్బు ఆదా అవుతుందన్నారు. దీనివల్ల మన కుటుంబాల ఆర్థిక భద్రతను పెంచుతుందని తెలిపారు. విందుల నియోజకవర్గ పరిధిలో జీఎస్టీ ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు యువత, వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన చొరవతో ఈ సంస్కరణల ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కాలని ఆమె ఆకాంక్షించారు.

శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకే చెకుముకి పరీక్షలు

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పరీక్షలను నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక అహోబిలం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి శాస్త్రీయ పరీక్షలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన జెవివి నాయకులతో కలిసి ఆవిష్కరించారుఉ. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థుల కోసం ఈ నెల 18వ తేదీన పాఠశాల స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. దీని వల్ల విద్యార్థుల మేధోశక్తిని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించుకునేందుకు ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జెవివి నాయకులు సనావుల్లా, శివరాం, బాలబయన్న, గఫూర్, కోరారు.

సంక్షిప్త వార్తలు

దత్తత గ్రామాలను అభివృద్ధి చేద్దాం

విశాలాంధ్ర -వీరబల్లి: దత్తత తీసుకో నాకు రావాలని అభివృద్ధి చేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భాస్కర్ అన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరుపల్లి నందు ఎన్ ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఏడవ రోజు దత్తత గ్రామమైన పెద్దమాదిగపల్లి నం దు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 50 మంది పైబ డి పాల్గొని ఎంపీపీ స్కూల్ నందు ప్లాస్టిక్ ర హిత సమాజాన్ని నిర్మించాలని అందులో భా గంగా గ్లాసులు పేపర్లు అన్నింటిని ఏరి వే యడం జరిగింది. అనంతరం ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని ఏడు రో జుల కార్యక్ర మంలో వాలంటీర్లు అందరూ చక్కగా పనిచేశారని కళాశాల ప్రిన్సిపల్ అ జంతుల్లా ఎన్ఎస్ ఎస్పిఓ కళాశాల ప్రిన్సి పల్ అజంతుల్లాన్ పో భాస్కర్, రఘురా మయ్య మాట్లాడుతూ ఇలాం టి కార్యక్రమా ల వల్ల సేవ చేయాలనేటటు వంటి తత్వాన్ని ఏర్పరచు కోవచ్చని నాయకత్వ లక్షణాలు అలవాడతాయని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

విశాలాంధ్ర-ముద్దనూరు: మండల పరిధిలోని కొత్తు ల్లి గ్రామం వద్ద ముద్దనూ రు-కడప జాతీయ రహదా రిలో అంగన్వాడీ టీచర్ ప్ర మీల అను ఆమె రోడ్డు దాటుతుం డగా ఇన్నోవా వాహనం ఢీకొని గాయాలు కావ డటంతో స్థానికులు 108సహకారంతో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా మని స్థానికులు తెలిపారు.

అన్న క్యాంటీన్‌లో భోజనం నాణ్యత ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: అన్నా క్యాం టీన్‌కు వస్తున్న ప్రజలకు నాణ్యత శుభ్రతతో కూడిన భోజనాన్ని అందించాలని ప్రజా వై ద్యాధికారి డాక్టర్ రమేష్ ఆదేశించారు. మం గళవారం నగర పరిశీలనలో భాగంగా పాత బస్టాండ్‌లోని అన్న క్యాంటీన్ సందర్శించి ప్ర జలకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరి శీలించానని తెలిపారు. అన్న క్యాంటీన్‌లో ప్రజలు అన్నం తిన్న తర్వాత ప్లేట్లలో ఉన్న వ్యర్థాలను ఒకచోట వేసి క్యాంటీన్ శుభ్రం గా ఉంచాలని ఆదేశించినట్లు తెలిపారు. అ న్న క్యాంటీన్‌లో అన్నం వడ్డించే ప్లేట్లు శు భ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఎటువం టి అసౌకర్యం కలగకుండా నాణ్యతతో కూ డిన భోజనాన్ని అందించాలని ఆదేశించిన ట్లు తెలిపారు. సంబంధిత శానిటరీ ఇన్స్పెక్ట ర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన ఎన్ఎఫ్ఏ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల ప రిధిలోనే టీ చౌదర వారిపల్లి క్లస్టర్‌లో సో మవారం ప్రకృతి వ్యవసాయ పొలాలను ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి సందర్శించ టం జరిగినది. వారు మాట్లాడుతూ ఆరుతడి ఎడ ఖ్యుడి విధానాన్ని పరిశీలించి రైతులు అవ లంబిస్తున్న విధానాన్ని వారితో మాట్లాడి దా నివల్ల కలిగే ఉపయోగాలను రైతులకి క్షుణ్ణం గా వివరించడం జరిగినది మొదటిగా రైతు లకు ఆరుతడి పంటలు వరిలో ఈ పద్ధతి పాటించడం వల్ల నీరు ఆదావడం వరిలో పి లకల శాతం పెరుగుతాయని అలాగే బీడ వీ డ నివారణ శ్రమ అధిక దిగుబడి సాధించ వచని తెలియజేయడం జరిగింది.

న్యాయవాది పెట్టిన కేసును రద్దు చేయాలని

- హైకోర్టుకెక్కిన రిటైర్డ్ డీఎస్పీ జయచంద్రుడు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి బార్ అసోసియేషన్‌కు చెందిన ఒక న్యాయ వాది తనపై పెట్టిన తప్పుడు కేసును రద్దు చేయాలంటూ పులివెందుల డిఎస్పి గా పని చేసిన రిటైర్డ్ డి.ఎస్.పి జయచంద్రుడు హై కోర్టులో క్వాష్ పిటిషన్ (8411/2025) దా ఖలు చేయగా రాయచోటి కోర్టులో ఉన్న కే సు రికార్డులను పంపించాలని హైకోర్టు ఆ దేశాలు ఇచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాలే శ్రీనివాసు లు, పఠాన్ మౌలాలి మరియు వారి కారును రాయచోటి అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉండిన శ్రీరాములు అక్రమంగా 2012 లో నిర్బంధించారని వారి బంధువుల పిటిషన్ మేరకు, న్యాయవాది పగడాల శ్రీనివాసుల ను రాయచోటి అడిషనల్ జుడీషియల్ మెజి స్ట్రేట్ కోర్టు కమిషనర్‌గా నియమించి రాయ చోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేయ మని 04.05.2012 ఆదేశాలు జారీ చేసిం ది. కోర్టు ఆదేశాల మేరకు అదే రోజు రాత్రి 8:30 గంటలకు కమీషనర్ గా నియమితు లైన న్యాయవాది పగడాల శ్రీనివాసులు మ రో ఇద్దరితో కలిసి కోర్టు కమిషనర్ లాగా వ్యవహరించకుండా, రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అర్బన్ పోలీసులపై గొడవ చేసి పోలీస్ స్టేషన్ రికార్డ్ గదికి తాళాలు వేశారని , ఈ గొడవపై రాయిచోటి అర్బన్ పోలీసులు క్రైమ్ నెంబర్. 114/2 012గా పగడాల శ్రీనివాసులు తోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేయగా సదరు కేసులో డీఎస్పీ హోదాలో తాను విచారణ అధికారిగా ఉన్నానని రిటైర్ డి.ఎస్.పి జయ చంద్రుడు హైకోర్టుకు సమర్పించిన పిటిషన్ లో పేర్కొన్నారు. తరువాత పగడాల శ్రీనివాసులు రాయచోటి అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరాములు పైన మరో నలుగురు పోలీసుల పైన 08.05.2012 తేదీన 342,353,120-బి6, 506 ఐపీసీ ప్రకారం సీ.సీ. 50/ 2013 ఒక ప్రైవేటు కేసును దాఖలు చేశారని హైకోర్టుకు వివరించారు. ప్రైవేటు కేసు దాఖలు చేసిన నాటికి తన పేరు ప్రైవేటు కేసులో లేకపోయినప్పటికీ రికార్డులను తారుమారు చేసి సదరు కేసులో తనను అక్రమంగా ఏ6 గా పగడాల శ్రీనివాసులు చేర్చడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కేసులో తమ వాదనను కోర్టుకు వినిపించుకోవడానికి రాయచోటి బారసోసియేషన్ నుండి గాని ఇతర బార్ అసోసియేషన్ ల నుండి గాని న్యాయవాదులను మా తరపున వాదించకుండా శ్రీనివాసులు అడ్డుపడ్డాడని రిటైర్డ్ డి.ఎస్.పి హైకోర్టుకు తెలిపిన పిటిషన్ లో పేర్కొన్నారు. రా యచోటి అర్బన్ పోలీ సుల పైన తన పైన పెట్టిన కేసు వివరాలు తెలుసుకోవడానికి కూడా గత 12 సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఇతర ప్రాంతాల న్యాయవాదులను తాము నియమించుకున్నట్లయితే వారిని కోర్టులోనికి రానివ్వకుండా అడుగుపెట్టనివ్వకుండా శ్రీనివాసులు గత 12 సంవత్సరాలుగా అడ్డుపడుతున్నాడని ఆయన హైకోర్టుకు తెలిపారు. రాయచోటి అర్బన్ పోలీసులు పగడాల శ్రీనివాసులు మరో ఇద్దరిపై పెట్టిన కేసు నుండి తప్పించుకోడానికే విచారణ అధికారిగా ఉన్న తనను ప్రైవేటు కేసులో ఆరో ముద్దాయిగా చేర్చాలని, దీనిని రద్దు చేయాలని గత నెలలో రిటైర్డ్ డిఎస్పి జయచంద్రుడు హైకోర్టు లో పిటీషన్ వేశారు. రిటైర్డ్ డి.ఎస్.పి పిటిషన్ను పరిశీలించిన అనంతరం రాయచోటి కోర్టులో పెండింగ్ లో ఉన్న సీ.సీ. 50 /2013 రికార్డులన్నీ హైకోర్టుకు సమర్పించాలని రాయచోటి ఏడింకోర్టును ఆదేశించారు.

వ్యవసాయానికి ఉపాధి పనులను అనుసంధానం చేయాలి

- ఎంపీ అవినాష్ రెడ్డికి ఆర్పీడీఎస్ వినతి

విశాలాంధ్ర-పులివెందుల: వ్యవసాయానికి ఉపాధి పనులను అనుసంధానం చేయాలని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని రెడ్డికి మంగళవారం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, ప్రతిని ధులు కలిసి రైతుల తరపున వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, రైతులు కూలీలకు వేతనాలు చెల్లించడంలో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని రైతుల వ్యవసాయ పనులకు నేరుగా అను సంధానం చేయడంవల్ల రైతులకు కూలీల పెట్టుబడి భారం గణనీయంగా తగ్గి రైతులకు ఆర్థికంగా కొంత ఊరట పొందుతారన్నారు. దీనివల్ల రైతులకు మాత్రమే కాకుండా గ్రా మీణ కూలీలకు కూడా మేలు చేస్తుందని, గ్రా మీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రఘురామిరెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎద్దుల అర్జున్ రెడ్డి, వైఎస్ఆర్పిపి వేముల మండల అధ్యక్షులు నాగేళ్ల సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ సదుపాయాల పరిశీలన

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం రేకలకుంట పంచాయతీ పరిధిలోని టి.రా మాపురం, టి.రామాపురం అగ్రహారం ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. మైదు కూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదే శాల మేరకు, బి.మఠం టిడిపి మండల అధ్య క్షులు చెన్నుపల్లి సబ్బారెడ్డి సూచనలతో, గ్రా మాలలో డ్రెయినేజీ కాలువల సమస్యలను గు ర్తించి పరిష్కరించేందుకు అధికారులు, నా యకులు సంయుక్తంగా కృషి చేస్తున్నారు. టిడిపి మండల యువ నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యూస్ ఏ ఈ వెంకటేష్, రేకలకుంట పంచాయతీ సచి వాలయ సెక్రటరీ శ్రీనివాసులు రెడ్డి, పం చాయతీ ఏఈ మురళి ధర్ రెడ్డి డ్రెయినేజీ లైన్‌లను పరిశీలించారు. సమన్వాత్మక ప్రాం తాలపై నివాసితులతో చర్చించి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్న ట్లు అధికారులు తెలిపారు. గుజ్జు రామాం జనేయులు, శివయాదవ్, గంగన్న, మధు, రాజారత్నం, దాసు, డెన్ని పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ చేత విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: కల్తీ మద్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ చేత విచారణ చేపట్టాలి. అని మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా మొలకలచెరువు దగ్గర కల్తీ మద్యం ఫ్యాక్టరీ తో పాటు కోట్ల విలువ చేసే కల్తీ మద్యం దొరకడం అక్కడ పనిచేస్తున్న బీహార్ కూలీలు పట్టుబడడం టిడిపి ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అద్దేపల్లి జనార్దన్ రావుకు టిడిపి పెద్దల లింకులు ఉన్నట్లు బహిర్గతం కావడంతో తమ పేర్లు ఎక్కడ బయటికి వస్తాయి అని ముఖ్య నేతలు హడలి పోతున్నారు. జనార్ధన్ రావు టిడిపి పెద్దల డైరెక్షన్లో లొంగిపోయేలా డ్రామాకు తెరదీశారు. ఆఫ్రికా నుంచి వస్తున్నప్పుడు జనార్దన్ రావు ఫోన్ పోయిందని తెలపడం . ఇవన్నీ చూస్తుంటే పలు అనుమానాలు దారి తీస్తున్నది దీనివల్ల పెద్ద నాయకుల బండారం బయటపడుతుంద ని. ఫోన్ కనిపించకుండా చేశారు. అందువల్ల ఇప్పుడు ప్రజలందరికీ అనుమానాలు కలుగుతున్నాయి. చంద్రబాబు నెల్లూరులో మాట్లాడుతూ నకిలీ మద్యంతయారు చేసిన విక్రయించిన వారికి అదే చివరి రోజు అని చెప్పడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నదని. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం. ఏలూరులో పట్టుబడ్డ కల్తీ మద్యం రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేసినట్లుగా అర్థమవుతున్నది. స్పష్టంగా అర్థమవుతుందనేది తెలుస్తుంది. అని నాగార్జున రెడ్డి అన్నారు.

సిపిఆర్ నేర్చుకోండి ప్రాణాలను నిలబెట్టండి

విశాలాంధ్ర-కడప: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగ రాజు ఆధ్వర్యంలో ప్రాణరక్షణ మన కర్తవ్యం అనే నినాదంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కా ర్యాలయంలో పనిచేయుచున్న వైద్య సిబ్బందికి సిపిఆర్ పైన అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగినది. పట్టణ ఆరోగ్య కేంద్రా లలోనూ, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల సిపిఆర్‌పైన అవగాహన కార్యక్రమములు జరుగుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ రాజు తెలిపారు. అనేస్థిషియా విభాగాధిపతి జిజిహెచ్ డాక్టర్ సునీల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ జిజిహెచ్ కృష్ణ చైతన్య గారు జిల్లా వైద్య కార్యాలయ సిబ్బందికి సిపిఆర్ పైన శిక్షణ ఇవ్వడం జరిగినది. జీఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, డిఐఓ డాక్టర్. ఉమామహేశ్వర కుమార్, డిపిఎంఓ డాక్టర్. శశిభూషణం, ఆడిసినల్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవికుమార్, డిఎస్ఓ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, ఆర్బిఎస్కె డాక్టర్ ప్రవీణ్, డిఎంఓ మనోరమ, డెమో భారతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయపు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి: సిపిఐ

విశాలాంధ్ర-రామాపురం: మండలం గోపగుడి పల్లి గ్రామంలో ఆదపూరి మాలపల్లెకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర అన్నారు, మంగళవారం దళితవాడలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు, దేశానికి స్వాతంత్రం వచ్చే 78 సంవత్సరాలైనా, నేటికీ అనేక దళిత వాడల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించ లేదు, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన దళితుల బ్రతుకులు మాత్రం మారలేదన్నారు, ఇందుకు నిదర్శనం ఆదపూరి మాలపల్లెలో దాదాపు 35 కుటుంబాలు నివసిస్తున్న, కనీసం ఎవరికైనా ఆరోగ్యం బాగాలేక అత్యవసర వైద్య అవసరమైన రోడ్డు మార్గం లేకపోవడంతో గ ర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, తీవ్ర ఇ బ్బందులు పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారు, చిన్నపిల్లలు స్కూల్ వెళ్లాలన్న రోడ్డు లేకపో వడంతో తల్లిదండ్రులు పనులు మానుకొని పిల్లలను స్కూలుకు వదలాల్సిన దుస్థితి ఏర్ప డిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందిం చి కనీస మౌలిక సదుపాయాలైన రోడ్డు ని ర్మాణం డ్రైనేజీ కాలువలు త్రాగునీటి సదుపా యం అంగన్వాడి కేంద్రం వీధి దీపాలు ఏర్పా టు చేయాలని లేని పక్షంలో భారత క మ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు, సుబ్బరాయు డు, సుబ్బమ్మ పాల్గొన్నారు.

వైవీయూ వీసీని కలిసిన అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: యోగివేమన యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజ శేఖర్ ను కలిసిన ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ సభ్యులు. మంగళవారం మర్యాదపూర్వకంగా అకాడమిక్ పరంగా మీకు యూనివర్సిటీ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వైస్ ఛాన్సలర్ తెలిపారు. అలానే, సింగల్ మేజర్ తీసేయమని మరియు ఎంసెట్ క్వాలిఫైయింగ్ మార్స్ తగ్గించమని మా యాజమాన్యం తరపున ప్రభుత్వానికి తెలియ చేయమని కోరగా అనుకూలంగా స్పందించారని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట రమణ, సెక్రటరీ శ్రీనివాసులు, సుబ్బా రెడ్డి, మేధా నరసిం హులు, జయ ప్రకాష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, సంజీవ రెడ్డి, రాఘవ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులు రెడ్డి, చంద్ర, నారా యణ వర్మ, నాగేశ్వర్‌రెడ్డి, మాధవరెడ్డి, రవీం ద్ర, రవిశేఖర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, చలమరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తొందరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని లావనూరు రైతు సేవా కేంద్రంలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి.చంద్ర నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 లోపు పంట నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని సూచించారు. బీడు భూములు కూడా యాప్‌లో నమోదు చేయాలని తెలియ చేసారు. అనంతరం కొండాపురం లోని వెంకటేశ్వర అగ్రి టెక్, బాలాజీ అగ్రిటెక్ శెనగ విత్తన ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.సాంకేతిక కారణాల వల్ల రాయితీ శెనగ విత్తనాల పంపిణీ కొంత ఆలస్యమైనదని తొందర్లోనే విత్తన పంపిణీ ప్రారంభం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు వ్యవసాయ సంచాలకులు రామ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రామాంజల్ రెడ్డి, నర్మద, గంగయ్య, రైతులు పాల్గొన్నారు.

17న క్రీడా పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారత ప్రభుత్వము యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) కడప జిల్లాలో వారి సహకారంతో ప్రొద్దుటూరు వికసిత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ అలాగే మహిళలకు కబడ్డీ టోర్నమెంట్ స్థానిక అనిబిసెంట్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు వికసిత ఫౌండేషన్ ఛైర్మెన్ శూలం లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. 15 నుంచి 25 సంవత్సరాలు లోపు గల యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ ప్రతిభను నిరూపించుకోవాలని తెలియజేశారు. అలాగే పురుషులకు వాలీబాల్ టోర్నమెంట్ మరియు స్త్రీలకు కబడ్డీ పోటీలకు పాల్గొనదలచ్చిన వారు 99664 75742, 91541 95061 అనే నెంబర్ లకు సంప్రదించాలని పేర్కొన్నారు. గెలిచినవారికి మొదటి బహుమతిగా 10 వేలు, రెండవ బహుమతిగా 7వేలు నగదు బహుమతితో పాటు ప్రశాంసాపత్రము బహుకరిస్తారని ఆమె తెలిపారు.

బద్వేల్ సీపీఐ నేత పిడుగు మస్తాన్‌కు సన్మానం

జీఎస్టీ పేరుతో ప్రజల సొమ్ము దోచుకుని సంబరాలా

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాలపై ఆగ్రహం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలో ఎస్టియు భవనంలో రవి అధ్యక్షతన సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ నూతన ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ అనునిత్యం బద్వేల్ నియోజకవర్గంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిగా పిడుగు మస్తాన్ బాధ్యతలు తీసుకున్న రోజు నుండి ప్రజా సమస్యల కోసం, పార్టీ ప్రతిష్ట కోసం, కార్యకర్తల సమస్యల కోసం ఏ వ్యక్తి నా సమస్య ఉన్నది అన్న పిలవగానే ఎన్ని పనులు ఉన్నా నియోజకవర్గంలో రాగల వ్యక్తి, సమస్యను పరిష్కరించడంలో ఓపిక ,సహనం, పార్టీ సభ్యుల పట్ల అంకిత భావం కలిగిన పిడుగు మస్తాన్‌కు ఏరియా కార్యదర్శి ఎన్నిక అవడం సంతోషం, ఆనందదాయకమన్నారు. అలాగే రాష్ట్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ నెల 16న కర్నూల్ జిల్లాలో ని ఓర్వకల్లు వద్ద జిఎస్టి సంబరాలని, అటహాసంగా కూటమి ప్రభుత్వం చేస్తుండడం సిగ్గుచేటని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ప్రజలను దోపిడీ చేసి మళ్లీ మీరే జిఎస్టి తగ్గించామని ప్రజలను కల్లబొల్లి మాటలు చెప్పి రకాలు బాలు పలకడం దానికి ప్రజాధనాన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయడం ఎంతవరకు సభమని బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. ఈ రాష్ట్రానికి 11 సంవత్సరాల పరిపాలనలో మీరు ప్రజలకు ఏమి వెలగబెట్టారు ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలన్నారు, రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ అన్నారు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమలలో ప్రకటన చేసి చేసింది ఏమీ లేదన్నారు. మరోపక్క రాష్ట్రంలో కులం పేరుతో మతం పేరుతో ప్రాంతాల పేరుతో చిచ్చులు పెట్టడం, ఎలక్షన్ సమీపించు సమయంలో ఏదో ఒక ఇష్యూ ప్రజల పైన రుద్ది ఆ సమస్యతో అందలం ఎక్కడ మా పరిపాలన గొప్పది మా పార్టీ గొప్పదని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు మీరు మేలు చేసింది గాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది గాని, నిరుద్యోగ సమస్య తీర్చింది

గాని, మహిళలకు ఉపాధి కల్పించింది గాని, రైతులకు పురుగుల మందులు, రేట్లు తగ్గించడంలో గాని ఏమి వలగబెట్టింది లేదని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఈ రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా ఏం ప్యాకేజిస్తారా, ఉక్కు ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తారా, స్వస్థత ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బాలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సహాయ కార్యదర్శి పివి రమణ, ఇమ్మానియేలు, రవికుమార్, వెంకటరమణ, కేశవ, సఫా, పిరయ్య, జాకోబ్, మహబూబ్ బాషా, షాహిదా, వెంకటేశ్వర్లు, రఫీ, మండల పార్టీ సభ్యులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి కాలువ నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయిన విషయంపై కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ శివచంద్రారెడ్డి కలెక్టర్ కు వివరించారు. ఒకటి, రెండు ట్రాన్స్ ఫార్మర్ లు రోడ్డు విస్తరణ పనులకు అడ్డుగా ఉన్నాయని కాల్వనిర్మాణం చేసేందుకు మధ్యలో ఉండడంతో పనులు నిలిచిపోయాయని త్వరితగతిన పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు. రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద వై జంక్షన్ ఏర్పాటు, కల్వర్టు నిర్మాణం పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే కలెక్టర్ కు వివరించారు. రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే కలెక్టర్ కు తెలిపారు.

ఎస్ఆర్ఐటి విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం హైదరా బాదుకు చెందిన ప్రముఖ కంపెనీ జెంట్రీ ల్యాబ్స్ వారు బీటెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచ్ల విద్యార్థులకు ఏఐ/ఎమ్మెల్ ఇంజనీర్ ఉద్యో గాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సి.ఎస్.ఈ బ్రాంచ్ నందు హెప్సీబా, తేజశ్రీ, గురు జోష్ణ, మహమ్మద్ జాఫర్‌లు ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు.ఎంపికైన వారికి ఏడాదికి నాలుగు లక్షల వేతనం ఇవ్వబడుతుందని టిపిఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఏ. వెంకటేశ్వర్ రెడ్డి, హెచ్.ఓ.డిలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

డిఆర్ఎం దృష్టికి నందలూరు రైల్వే సమస్యలు

విశాలాంధ్ర - నందలూరు : నందలూరు రైల్వే కేంద్రంలోని ముఖ్యమైన సమస్యలను స్థానిక రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ నెంబర్ రాచూరి మురళి మంగళవారం నాడు గుంటకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా ని, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎన్. మనోజ్ ని కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కోవిడ్ 19 సమయం కన్నా ముందు నిలబడే ప్రతి ఒక్క రైలు నిలుపుదల ఇవ్వవలసినదిగా, రైల్వే స్టేషన్ వద్ద నిర్మిస్తున్నటువంటి నూతన అండర్ సబ్ వే లో పాదాచారులకు ఫుట్ పాత్ నిర్మించలేదు కనుక దానికి పరిష్కారం చూపవలెనని కోరడం జరిగిందని అన్నారు. రైల్వే కమ్యూనిటీ హాల్ నందు ప్రతి సంవత్సరము వందల సంఖ్యలో ముఖ్యమైనటువంటి కళ్యాణాలు, వివిధ ముఖ్యమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి కానీ రైల్వే కమ్యూనిటీ హాల్ యందు సరియైన వసతులు లేవు కనుక రైల్వే కమ్యూనిటీ హాల్ ని ఎయిర్ కండిషన్ చేసి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మండలంలోని చాలామంది కార్తిక మాసంలోని అయ్యప్ప భక్తులు శబరిమలై కి పోతూ ఉంటారు వారికి స్పెషల్ ట్రైన్లు నందలూరులో నిలుపుదల చేయవలసినదిగా, నందలూరులోని వందల ఎకరాల రైల్వే స్థలాన్ని రైల్వే అవసరాలకు ఉపయోగించుకోవలసినదిగా, మండలంలోని చిన్న పిల్లలు, యువతకు రైల్వే క్రీడా మైదానాన్ని నిర్మించి దానిని అభివృద్ధి చేయాలని కోరడం జరిగినది అని తెలిపారు. సమస్యలు విన్న అధికారులు ట్రైన్లు స్టాపింగ్ యొక్క సమస్యలను అప్రోలింగ్ పరిశీలనలో ఉన్నవని, అండర్ గ్రౌండ్ సబ్ వే ఫుట్పాత్ కొరకు వెంటనే తగు చర్యలు చేపడతామని, శబరిమల స్పెషల్ ట్రైన్స్ నందలూరులో స్టాపింగ్ ఇస్తామని, రైల్వే కమ్యూనిటీ హాల్ ని ప్రైవేటీకరణ టెండర్ల రూపంలో నిర్వహించి ఆధునీకరణ ఖచ్చితంగా చేస్తామని తెలియజేయడం జరిగినది అని అన్నారు. చిన్నపిల్లలు, యువకులక కొరకు క్రీడా మైదానాల గురించి అధికారుల సమావేశాలలో చర్చించి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేశారని అన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఆదా..

ప్రతి దుకాణం ముందు జిఎస్టి తగ్గింపు వివరాలు ఉంచాలి

విశాలాంధ్ర - మైదుకూరు : జిఎస్టి తగ్గింపుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని సహాయ డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామలింగేశ్వర రెడ్డి తెలియజేశారు. మంగళవారం మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయం నందు జరిగిన జిఎస్టి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుం బానికి కనీసం రూ.6000 నుంచి 15000 వరకు ఆదా కలుగుతుందని, ప్రతి దుకాణం ఎదుట తగ్గించిన జిఎస్టి ప్రచురించాలని, అలాగే గతంలో ఉన్న జీఎస్టీకి ఇపుడు కొత్తగా వచ్చిన జీఎస్టీ లో ఉన్న తేడాను అందరికీ వివరించాలని,ఇందుకు ప్రతి దుకాణదారులతో పాటు ప్రజలు కూడా జిఎస్టి తగ్గింపు వల్ల తాము పొందుతున్న ఆదా ను తెలుసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీఎస్టీ స్పెషల్ ఆఫీసర్ చక్ర నాయక్, మైదుకూరు ఎంపీడీవో ఏవో నాగేంద్ర బాబు, మునిసిపల్ మేనేజర్ నాగార్జున రెడ్డి, స్వర్ణాంధ్ర విజన్ 2047 యాంగ్ ప్రొఫెషనల్ వినోద్ కుమార్, పలు శాఖలక అధికారులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత బదిలీలలో రిలీవర్ లేక అక్కడే ఉన్నటువంటి ఉపాధ్యాయులను రిలీవ్ చేసి వారు బదిలీ పొందినటువంటి స్థానాలకు వారిని బదిలీ చేయాలని కడప జిల్లా డీఈఓ షేక్ శంసుద్దీన్ ని కలిసిన ఎస్ టి ఎఫ్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు మాట్లాడుతూ 2025 డిఎస్సి ఉపాధ్యాయులు కోరుకున్న స్థానాల్లోనే కాకుండా రిలీవర్ లేక బదిలీలలో అక్కడే ఉన్నటువంటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని విద్యాశాఖ అధికారిని ఆయన కోరారు. ఎంతోమంది ఉపాధ్యాయులు గత ఎనిమిది సంవత్సరాలుగా అక్కడే పని చేస్తూ బదిలీ పొందిన పొందినప్పటికీ పాత స్థానాల్లోనే వారు ఉండడం చాలా బాధాకరమన్నారు. కావున వెంటనే వారిని రిలీవ్ చేయవలసిందిగా విద్యాశాఖ అధికారిని కోరారు.మోడల్ ప్రైమరీ స్కూల్లో 2025 డీఎస్సీ నియమాకాలలో పిఎస్ హెచ్ఎం రావడం జరిగింది. కావున అక్కడ ఉన్న సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులను రిలీవ్ చేయవలసిందిగా విద్యాశాఖ అధికారిని కోరారు. విద్యాశాఖ అధికారిని కలిసిన వారిలో ఎస్ టి ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ తుపాకుల మురళి, జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి నాగేంద్ర ఉన్నారు.

సూపర్ సక్సెస్‌తో సూపర్ సిక్స్ పథకాలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోకుండా అధికారులు సకాలంలో ప్రభుత్వ సేవలు అందిం చాలని ఎమ్మెల్యే నల్లారి కిశోర్కుమార్రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో మండలంలోని సమస్యల పరిష్కారం కోసం మార్కెటు కమిటీ మాజీ ఛైర్మన్, తెదేపా సీనియర్ నాయకులు కంభం నిరంజన్రెడ్డితో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో రెవెన్యూ, విద్యుత్తు, హౌసింగ్ సమస్యలు ఎక్కువగా ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. అధికారులు, నాయకులు సమన్వ యంతో గ్రామ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలను ఎక్కువగా కార్యాలయాల చుట్టూ తిప్పు కోకుండా ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాన్కో అధికారులు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల సమస్యలు రైతులకు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల, మార్కెటు కమిటీ ఛైర్మన్ చంద్రమౌళి విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, భాజపా జిల్లా కార్యదర్శి నరేంద్రకుమార్రెడ్డి, మాజీ సర్పంచి రాజేంద్రచారి, తెదేపా నాయకులు శేషరెడ్డి, గాంధీపేట రమణ, రమేష్ పీసీ పాల్గొన్నారు.

దోమల నియంత్రణ - మనందరి భాధ్యత

విశాలాంధ్ర -సింహాద్రి పురం : దోమల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యతని మల్లేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు మండల పరిధి లోని బిదినంచెర్ల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పైడిపాలెం గ్రామంలో సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే విస్తృతంగా నిర్వహించారు.సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నారా అనే విషయాన్ని విచారించి, మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, సి.హెచ్.ఓ పవిత్ర, ఆరోగ్య కార్యకర్త నాగలక్ష్మి, ఆశా కార్యకర్త ఉమా పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బదిలీ తప్పనిసరి

విశాలాంధ్ర -సింహాద్రిపురం : మండల పరిధిలోని ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో ఉపాధ్యారాయులు సి.లావణ్య ను మంగళ వారం బలపనూరు జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ మురళీకృష్ణ, మోడల్ ప్రైమరీ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు రాజేశ్వర్ రెడ్డి ఘనంగా శాలువాలు కప్పి పూల మాలలు వేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, విద్యార్థులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం

విశాలాంధ్ర -కలికిరి : ఆడ పిల్లలను రక్షిద్దాం -ఆడ పిల్లలను చదివిద్దాం (భేటీ బచ్చావో -భేటీ పడావో)అని డిప్యూటీ హెల్త్ ఎద్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. అంతర్జాతీయ బాలికా వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల) పాఠశాలలో హెచ్. ఎమ్. జయమ్మ అధ్యక్షతన డిప్యూటీ హెల్త్ ఎద్యు కేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు.అనంతరం కర పత్రాలు పంపిణీ చేయడం,అంతర్జాతీయ బాలికా నినాదాలు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎమ్ జయమ్మ,, పీఈటి. చిన్నప్పఎమ్. పీ.హెచ్.ఎస్. సుధాకర్, ఎమ్. ఎల్ హెచ్. పీ గీత, ఏఎన్ఎమ్లు రెడ్డీబి, అమ్మాజీ, ఆశాకార్యకర్త లలిత,ఉపాధ్యాయ బృందం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న డాక్టర్ల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని, కూటమి ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటి వేణుగోపాల్, నాగ సుబ్బారెడ్డి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు.మరియమ్మలు డిమాండ్ చేశారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కడప జిల్లా సమితి పిలుపుమేరకు కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏవో శంకరయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి నేతలు కూటమి అధికారంలోకి వచ్చిన తక్షణం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా, కమలాపురం నియోజకవర్గ కార్యదర్శి పి.చంద్రశేఖర్,నగర అధ్యక్షులు పిచ్చి నేని సుబ్బరాయుడు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి శాం తమ్మ, ఉపాధ్యక్షులు అనసూయ, కోశాధికారి అమ్ములు, నగర అధ్య క్షురాలు ఏ.ఎల్ .నరసమ్మ, జిల్లా నాయకు రాళ్లు డోరతి, మంజుల, విజయశాంతి, నారాయణమ్మ. సుధారాణి ఆశాలు పాల్గొన్నారు.

సేవకు ప్రతిఫలం సన్మానం



విశాలాంధ్ర -సంబేపల్లె:అంకితభావంతో అత్యుత్తమ విద్యను అందించిన ఉపాధ్యాయుడు కృష్ణయ్య సేవలకు ప్రతిఫలంగా గ్రామస్తులు సన్మానించడం సంతోష మని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. రెడ్డిమల్లువారిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా కృష్ణయ్య 8 ఏళ్లు పనిచేశారు. కృష్ణయ్య బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు బాలాజీ, నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్మశాన, డ్రైనేజీ సమస్యలపై నిలదీస్తే సీపీఐ నేతలపై కేసులా !

సిపిఐ నేతలపై పెట్టిన కేసులను తక్షణం ఎత్తివేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : నెలల తరబడి ఉన్న స్మశాన, డ్రైనేజీ సమస్యను పట్టించుకోవాలని, పరిష్కరించాలని కడప అలంఖాన్ పల్లె 49 వ డివిజన్ సచివాలయాన్ని ముట్టడించి సిబ్బందిని నిలదీసి ప్రశ్నించినందుకు దస్తగిరి పేట వాసులతోపాటు, సిపిఐ నాయకులపై పోలీసులు కేసును నమోదు చేయడం దారుణమని సిపిఐ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు పి. మల్లికార్జున, యస్.గౌస్ లు పేర్కొన్నారు. సిపిఐ నగర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అలంఖాన్ పల్లి, దస్తగిరి పేటలో నెలల తరబడి ఉన్న డ్రైనేజీ, స్మశాన సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజానికం పలుమార్లు కార్పొరేషన్ సచివాలయ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన నేపథ్యంలో సోమవారం చేపట్టిన సచివాలయం ముట్టడి చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, ఆలంఖాన్ పల్లె సిపిఐ శాఖ కార్యదర్శి నాగరాజు, నగర కార్యవర్గ సభ్యులు భాగ్యలక్ష్మి, నరేష్ లతోపాటు, దస్తగిరి పేట మహిళలపై పోలీసులు కేసు నమోదు చేయడం

తగదన్నారు.దస్తగిరి పేటవాసులు సిపిఐ నాయకులపై కడప తాలూకా పోలీసులు బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

ఇంజనీర్ సుబ్బరాయుడు మృతికి సిపిఐ సంతాపం



విశాలాంధ్ర-కడప రూరల్ : కరవు పీడిత రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, నిర్మాణం కోసం పరితపించిన విశ్రాంత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మంగళవారం అనంతపురం పట్టణంలోని తన ఇంటిలో యం.సుబ్బరాయుడు మృతికి చెందారు. ఆయన మృతికి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. ఆయన మన సంతా రాయలసీమ నీటి పారుదల ప్రాజెక్టుల స్థితి గతులు, తుంగభద్ర నదీ జలాలను సద్వినియోగం చేసుకోవడానికి వేదవతి ఎత్తిపోతల, గుండ్రేవుల రిజర్వాయరు నిర్మాణం చేయాలన్న అంశాల చుట్టూ పరిభ్రమిస్తూ ఉండేదన్నారు. ఇంజనీర్ సుబ్బరాయుడుకు మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను.

భవన కార్మికుడు ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర-మదనపల్లె : ఒంటరి తనాన్ని భరించలేని భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు.స్థానిక అమ్మ చెరువుమిట్ట కు చెందిన రహంతుల్లా కుమారుడు చాంద్ బాషా భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. కాగా భార్య వదిలి వెళ్లిపోవడంతో ఒంటరితనాన్ని భరించలేక మద్యానికి అలవాటు పడ్డాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై, మద్యం సేవించి, ఆ మత్తులో బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

విద్యుత్ కార్మికుల పోరాటానికి సిపిఐ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-కడప రూరల్ : విద్యుత్ ఉత్పత్తి సరఫరా పంపిణీ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మిక సమస్యలను యాజమాన్యాలు ప్రభుత్వం జోక్యం చేసుకొని చర్చలు జరిపి వారి న్యాయమైన కోరికలు హక్కులు నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర డిమాండ్ చేశారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యో గులు కార్మికులు గత ఆరు నెలల నుండి వివిధ రూపాల్లో ప్రభుత్వానికి విన్నవించిన సమ్మె నోటీసులు ఇచ్చిన ప్రత్యక్ష పోరాటాలు చేసిన విద్యుత్ సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వం విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పట్టించుకోకుండా మొండిగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని విద్యుత్తు కార్మికులు న్యాయమైన కోరికలు తీర్చి సమ్మె విరమింప చేయాలని కోరారు. విద్యుత్ కార్మికులకు కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారు తెలియజేశారు.

ఏఐటియుసి సంపూర్ణ మద్దతు

విద్యుత్ యాజమాన్య మొండి వైఖరి కారణంగానే సమ్మె జరుగుతున్నదని సమ్మెకు ఏఐటియుసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు కార్మికులు చర్చలు విఫలమవ్వడానికి యాజ మాన్యం బాధ్యత వహించాలన్నారు. సంఘాలతో జరిపిన చర్చల్లోనూ యాజమాన్యం మొండి వైఖరి అవలంభించింది. పదేపదే విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో సమ్మె అనివార్యంగా మారిందని అగ్రహం వ్యక్తం చేశారు.

వెంకటేష్ కుటుంబానికి న్యాయం చేయండి

విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: గాయపడిన వెంకటేష్ కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటీయూసీ జై భీమ్ నాయకులు పోలీసులను కోరారు.నాగన్న కోట కు చెందిన వెంకటేష్ ఈ నెల 8న వెంకటేష్ డ్రైవింగ్‌కు బయట ప్రాంతాలకు వెళ్లాడు. భార్య సుశీల కుమారుడు ఇంటిలో నిద్రిస్తున్నారు. అర్ధరాత్రిలో ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు తలుపు తట్టి నిద్ర లేపారు. నీళ్లు కావాలని కోరి అసభ్యంగా వ్యవహరించారు. వెంకటేష్ ఇద్దరు యువకులను నిలదీశాడు. దీంతో యువకులిద్దరూ వెంకటేష్‌పై దాడి చేసి గాయపరిచారు. దీంతో వెంకటేశును చికిత్స నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. బాధితుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు పిటియం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాధితుని తండ్రి చిన్నప్పతో పాటు జై భీమ్ భారత్ పార్టీ జిల్లా నాయకులు కోన భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాం బశివ, ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజక వర్గ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, కార్యదర్శి సలీం భాష వారి అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాల విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం, అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమా వేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రతి ఒక్కరు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థుల శిక్షణ, అకాడెమిక్ పురోగతి, పరిశ్రమ ఆధారిత ప్రాజెక్టులు, భవిష్యత్తు అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ యెన్ విజయ్ కుమార్ నటేశన్, కోఆర్డినేటర్ ఆర్.బి.వినోద్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీ లేనిదే సృష్టి లేదు

విశాలాంధ్ర-రాయచోటి:సమాజంలో స్త్రీ, పురుషులు సమానమేనని, స్త్రీ సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు మేరకు అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమెన్స్ చైల్డ్ వెల్ఫర్ సొసైటీ, వైద్య ఆరోగ్య శాఖ,విద్యాశాఖ, గుడ్ నైబర్స్,

ప్రజా చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో బారి ర్యాలీ,మానవహారం నిర్వహించారు. బాలికలను ఉత్సాహ పరిచేలా కాంపిటీషన్‌లు నిర్వహించి కలెక్టర్‌చే ప్రతిభ కనబర్చే విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేస్తారన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ఆపాలి

విశాలాంధ్ర-కడప : పబ్లిక్, ప్రవేట్, పార్టనర్షిప్ పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థు లకు వైద్య విద్యను దూరం చేయొద్దని పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కడప నగరంలోని పిఆర్ ఎస్ వైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నమెడికల్ కళాశాలలను కూటమి ఎన్డీఏ ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటికరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్యను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 590 ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరించుకొని, పూర్తిస్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి, కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు జగదీశ్, యశ్వంత్ పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలు బే ఖాతర్..పాఠశాలలో సచివాలయ విధులు

విశాలాంధ్ర-రామసముద్రం : గత ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చింది. పరిపాలనకు భవనాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో పాలన చేసింది. దీంతో కొంతమంది రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించారు. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ పాఠశాలలను ఖాళీ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించి ఖాళీ చేయించింది.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో హైకోర్టు ఆదే శాలు బేఖాతరు చేసి అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని అరికెల మానేవారిపల్లి సచివాలయ ఉద్యోగులు అరికెల ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం పాలన కొనసాగి స్తున్నారు. గతంలో పంచాయతీ భవనంలో సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండేవారు.అరికెల సచివాలయం పునాదులకే పరిమితమైపోయింది. ఇప్పటికైనా సంబం ధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలను తిరిగి విద్యార్థులతో కళకళలాడే విధంగా చూడాలని విద్యాశాఖ భవనం విద్యాశాఖకే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నకిలీ మద్యాన్ని అరికట్టాలని వెల్లువెత్తిన నిరసనలు

చింతల ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఆఫీసు ఎదుట ధర్నా

విశాలాంధ్ర- పీలేరు : టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా చేసి అన్ని ప్రాంతాల్లో కూడా టిడిపి నాయకుల చేతే తయారుచేసి ప్రజల ప్రాణాలని హరిస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మాజీ శాసన సభ్యులు నాయకత్వంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ నేపథ్యంలోపీలేరు పట్టణంలో మంగళవారం వైసిపి అద్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీలేరు ఎక్సైజ్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిరసన ప్రదర్శన చేపట్టారు. కూటమి ప్రభుత్వ కల్తీ మద్యం విధానాల్ని నిరసిస్తూ ఎక్సైజ్ ఆఫీసర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చింతల రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ నకిలీ మద్యంపై "సిట్" దర్యాప్తు హాస్యాస్పదమని ఈ కేసును నీరు గార్చేందుకే సిట్ ఏర్పాటు చేశారన్నారు. మొలకల చెరువు నుంచి మన రాష్ట్రం,

మన దేశం దాడి ఆఫ్రికా వరకు కల్తీ మద్యం రాకెట్ విస్తరించిందన్నారు. నకిలీ మద్యం కుంభకోణం పై సిబిఐ దర్యాప్తు కోరాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ వైసీపీ శ్రేణులు పీలేరు మండల పార్టీ కన్వీనర్ దండు జగన్ మోహన్ రెడ్డి, పీలేరు ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి, పీలేరు జడ్పీటీసీ సభ్యులు, రత్న శేఖర్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు సుంకర్ చక్రధర్, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాళ్లు మహితఆనంద్,హరిత,ఉదయ కుమార్, టెలికామ్ బోర్డు మెంబెర్ ఆనంద,రాష్ట్ర మైనారిటీ నాయకుడు షాకీర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల నరసింహా రెడ్డి,పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా,మాజీ వైసీపీ మండల కన్వీనర్ నారే వెంకటరమణా రెడ్డి, ఎంపీటీసీ మంచూరి మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ అమర నాథ్ రెడ్డి, షబ్బీర్,నీరజ చంద్రా రెడ్డి, నరేంద్ర రెడ్డి,వినోద్, పీలేరు వార్డు మెంబర్లు సాంబశివారెడ్డి విక్టరీ, వెంకటరమణారెడ్డి, అభిద్,మల్లి కార్జున రెడ్డి, మల్లెల శ్రీనాథ రెడ్డి,పరమేష్, మునీర్,భువనేశ్వర రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,ఒంటిల్లు లోకనాథ్ రెడ్డి,లక్ష్మి రెడ్డి, కాలనీ చిన్న,చీకటిపల్లి రమణ, చీకటి పల్లి విజయ్ కుమార్,గోవర్ధన రెడ్డి, వేపులబైలు నాయకులు రమేష్ రెడ్డి, భవనం వెంకటరమణా రెడ్డి, టీవీ మెకానిక్ జైపాల్ రెడ్డి, మదనపల్లి రోడ్డు టర్నింగ్ జైపాల్ రెడ్డి, బాలంవారి పల్లి కృష్ణయ్య, బండ్లవంక నాగభూషణం,కుచ్చు ఖాదర్ భాష,జయరామయ్య, యల్లప్ప, సి. కె. వెంకటేశ్వర్లు, బలరామ్, జయ చంద్ర, కంభం అనిల్ కుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి, పీలేరు మహిళా కార్యకర్తలు సపూర, లక్ష్మిదేవి, అరుణ, రాజేశ్వరి, నాగరాజమ్మ,మల్లేశ్వరి, షహనాజ్,వైసిపి నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కల్తీ మద్యంతోప్రజల ప్రాణాలు తీసిన వైసీపీ :పోలిశెట్టి సురేంద్ర ధ్వజం

విశాలాంధ్ర- పీలేరు: అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ కీ కల్తీ మద్యం, నకిలీ మద్యం తయారు చేసి ప్రజలప్రాణాలుతీసినవైసీపీ,ప్రస్తుతం నిరసనలు తెలపడం హాస్యాస్పందంగా ఉందని టీడీపీ నాయకులు నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ పోలిశెట్టి సురేంద్ర ద్వజమె త్తారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లాగా సొంత బ్రాండ్లతో మద్యాన్ని తయారుచేసి ప్రజల ప్రాణాలను హరించారన్నారు. ప్రజల ధనాన్ని దోచుకున్నారన్నారు. కూటమి నాయకత్వానికి మచ్చ తేవడానికి కొంతమంది నాయకులు వైసిపి ప్రయత్నాలు చేయడం తగదన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర- పీలేరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల పీలేరు చిత్తూర్ రోడ్డులో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పీలేరు సూపర్వైజర్ స్వరూప అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలకు ఎస్సే రైటింగ్ స్పీచ్ తదితర వాటిపై పిల్లలకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో స్వరూప, స్వర్ణ అక్కయ్యమ్మ అంగన్వాడి కార్యకర్తలు ధనలక్ష్మి భూదేవి, గురుకుల బాలికలు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర - మదనపల్లె : భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. మదనపల్లె పట్టణం, మోతి నగర్ కు చెందిన షేక్ వసీమ్ రామసముద్రం కు చెందిన హీనా కౌసర్ ను రెండేళ్లక్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఏడాది వయసున్న కుమారుడున్నాడు. కాగా గత కొంతకాలంగా భార్యను అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నాడు. తరచూ కొట్టడం, తిడుతూ హింసించేవాడు. దీంతో మంగళవారం భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో భర్త దాడి చేసి కొట్టడంతో తీవ్ర మనస్థాపానికి గురైన హీనా కౌసర్ ఇంట్లో ఉన్న ఎలుకల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. వైద్యులు చికిత్స అందిస్తుండగా భర్త రావడంతో బాధితురాలి కుటుంబ సభ్యులుపై ఒక్కసారిగా అతనిపై ఘర్షణకు దిగారు. ఔట్ పోస్ట్ పోలీసుల అడ్డుకొని బాధితురాలిని తిరుపతికి రెఫర్ చేయించారు. ఒకటో పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

చిరు వ్యాపారిపై టిడిపి నేత దాడి.. చంపేస్తానంటూ బెదిరింపులు

విశాలాంధ్ర-మదనపల్లె : భూ వివాదంలో చిరు వ్యాపారిపై టిడిపి నాయకుడు దౌర్జన్యం చేసి, చితక బాదాడు. భూమిలోకి అడుగు పెట్టావంటే చంపుతానని బెదిరించాడు. ఈ సంఘటన మంగళవారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. ఎదనపల్లె పట్టణం, సురభి కాలనీ చెందిన మోహన్ మురళి హంద్రీనీవా కాలువ సమీపంలో 1997లో మరో రైతు నుంచి 19 స్థలాన్ని కొనుగోలు చేశాడు. అయితే ఇటీవల అపొలం పక్కనే మదనపల్లికి చెందిన టిడిపి నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ కొంత భూమి ని కొనుగోలు చేసి, మోహన్ మురళికి చెందిన భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పలుమార్లు ఘర్షణలు పడ్డారు. ఈ నేపథ్యంలో మంగళవారం మోహన్ మురళి తన పొలంలో పనులు చేసుకుంటుండగా అక్కడి చేరుకున్న మాజీ మునిసిపల్ ఛైర్మన్ తన డ్రైవర్‌తో కలిసి అతనిపై దాడి చేశారు. మరోసారి పొలంలోకి అడుగుపెట్టావంటే చంపేస్తానంటూ హెచ్చరించాడు. స్థానికులు అడ్డుకొని బాధితున్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

ప్రొద్దుటూరులో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ప్రొద్దుటూరులోని శివాలయం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ శిబిరాన్ని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భగా రాచమల్లు మాట్లాడుతూ తమ వంతుగా ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా సుమారు 70 వేల మంది నుంచి సంతకాలను సేకరించేలా ప్రణాళిక చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బంగారు రెడ్డి, సిఎస్ ఖాజాతో పాటు పలువురు కౌన్సిలర్‌లు, పలువురు అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిర నిర్వహణ

విశాలాంధ్ర-వాల్మీకిపురం:మధ్య పయస్సులో ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు వేయించుకోవాలని తిరుపతి రమాదేవి సూపర్ స్పెషాలిటీ వైద్యులు వెంకట్రమణ, భార్గవ్లు అన్నారు మంగళవారం ఎంపీ డీవో కార్యాలయ ఆవరణలో జానపద వృత్తి కళాకారుల సంఘంఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి దాదాపు 300 మంది హాజరై వైద్యపరీక్షలు చేయిం చుకున్నారు ఉచితంగా మాత్రలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జానపద వృత్తి కళాకారులు సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కరించడంలో పాలకుల విఫలం:సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రజాసమస్యల పరిష్కరించ డంలో పాలకుల విఫలమయ్యారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి కృష్ణప్ప నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి విమర్శించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదన్నారు. కడప బెంగుళూరు రైల్వే లైన్ నిర్మాణ పనులు ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. మదనపల్లి జిల్లా చేస్తామని ఇచ్చిన హామీ,బిటికళాశాలను యూనివర్సిటీ చేస్తామని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కుతున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను పిపిపి పద్ధతుల్లో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారన్నారు. ఇంత పెద్ద ఎత్తున్న అవినీతి అరాచకాలు జరుగుతుంటే ఎమ్మెల్యే గారు ఏం చేస్తున్నారో అర్థం కాలేదని,ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యాంన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కే మాధవ్ రెడ్డి శేఖర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సిఎన్ఆర్ కళాశాలను పరిశీలించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ఎస్సిఎన్ఆర్ ఇంటర్, డిగ్రీ కాలేజీను టీఎన్టీయుసి నాయకులు చింతకుంట కుతు బుద్దీన్, 34వ వార్డు టీడీపీ నాయకులు పోసా భాస్కర్, నీలాపురం మహబూబ్ బాషా, జహీరుద్దీన్‌లు మంగళవారం పరిశీలించారు. మున్సిపాలిటీ వారి డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ చాలా కాలం నుండి లీక్ కావడం వల్ల నీళ్లు గ్రౌండ్లో ఉండి దోమలు విపరీతంగా పెరిగిపోయి విద్యార్థులు క్లాస్ రూంలో ల్యాబ్ లలో లెక్చలర్ ఆఫీసు రూమ్లలో విపరీతంగా దోమలు ఉన్నాయని ఈ సమస్యపై ప్రిన్సిపల్ పిలుపు మేరకు పరిశీలించారు. ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇంచార్జ్ నూర్ భాషాల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్, లెక్చరర్లు పాల్గొన్నారు.

డ్రోన్ల సహాయంతో జూదరుల అరెస్టు

విశాలాంధ్ర -వాల్మీకిపురం:వాల్మీకిపురం మండలంలోని మేకలవారిపల్లె అటవీ ప్రాంతంలో మంగళవారం డ్రోన్ సహాయంతో కోడి పందాలు ఆడుతున్న 15 మంది జూదరులతో పాటు 19 ద్విచక్ర వాహనాలు ఎస్బీ సీఐ రాజారమేష్ ఆధ్వర్యంలోని ఎస్బీ సిబ్బంది, జిల్లా ఎస్టీఎఫ్ పార్టీ సంయుక్తంగా దాడులు నిర్వహించి తమకు అప్పగించినట్లు మంగళవారం స్థానిక ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు వాల్మీకిపురం, కలికిరి, నిమ్మనపల్లె, కలకడ మండలాలకు చెందిన ఎసీ సిబ్బంది డ్రోన్ సహాయంతో చాకచక్యంగా అటవీ ప్రాంతాన్ని గాలించి అక్కడున్న జూదరులతో పాటు, 19 ద్విచక్రవాహనాలను తమకు స్వాధీనం చేశారని, వీరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు మేనేజర్ టి స్వాతి పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం నారాయణ పాఠశాలలో మంగళవారం ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య సేవా సంఘం ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ఉద్దేశించి స్వాతి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు విద్యార్థిని విద్యార్థులు ఎయిడ్స్ మహమ్మారి నివారణకు ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోరారు. ప్రిన్సిపల్ ఖాదర్ వలీ మాట్లాడుతూ ప్రజా చైతన్య సేవా సంఘం ఇలాంటి సదస్సులు నిర్వహించడం వల్ల యువతి యువకుల్లో పూర్తిగా మార్పు %ఝ% వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏటీఎం శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటే అన్ని రకాల వ్యాధులు రాకుండే ఉండేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య సేవా సంఘం ఏఎన్ఎం ప్రవీణ, ఓఆర్ డబ్ల్యు విజయలక్ష్మి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలనపై రాష్ట్ర స్థాయి క్యాంపెయిన్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణ మండలి, కడప జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ, నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడు య్కేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "ఐఈసీ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని గౌతమ్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సుధీర్, డైరెక్టర్ డాక్టర్ టీ.ఈ.ఎం నాయుడు, అధ్యాపక సిబ్బంది మాదిసుదన్ రెడ్డి, నరేష్, హరిబాబు, హుస్సేన్, రమాదేవి, ఆశ, విద్యార్థులు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ సంస్థ సిబ్బంది ఓలమ్మ, భాగ్యలక్ష్మీ, నూర్జహాన్ పాల్గొన్నారు. కడప జిల్లా దిశ క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ వేంపల్లి, మేనేజర్ పి.నరేష్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందు కొచ్చేలా నాకో ఆదేశాలకనుగుణంగా కడప జిల్లాలలో అవగాహనా కార్యక్రమాల్ని చేపట్టామని తెలియచేసారు.

ప్రతిష్టను దెబ్బతీసేందుకు వైసీపీ కుట్రలు :వెంకటేష్

విశాలాంధ్ర -మదనపల్లె : కూటమి ప్రతిష్టను దెబ్బతీసేందుకు వైసీపి కుట్రలు పన్నుతోందని,తప్పులు చేసి వాటిని కప్పిపుచ్చుకోవడం షరా మామూలేనని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వేంకటేష్ ఆరోపించారు. మంగళవారం నిమ్మనపల్లి సర్కిల్ లోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకలచెరువు మండలంలో కల్తీ మద్యం తయారీ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా అందులో టిడిపి ఇన్చార్జ్ జయచంద్రా రెడ్డి ప్రమేయం

ఉందని తెలియగానే పార్టీ అధిష్టానం అతనిని సస్పెండ్ చేసిందన్నారు. ఈ నిర్ణయమే తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు అద్దం పడుతోందన్నారు. ఈ కల్తీ మద్యం తయారీలో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్ధన్ రావు వైసీపీ నాయకుడు,మాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకే కల్తీ మద్యం తయారీ చేయడం జరిగిందని తన వాంగ్మూలంలో పోలీసులకు తెలిపారని గుర్తు చేశారు. ..జగన్, చంద్రబాబు పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని,లేనిపక్షంలో తగిన రీతిలో బుద్ధిచెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు గండికోట గణేష్ బాబు,గ్రామకమిటీ అధ్యక్షుడు బి.మల్లికార్జున, షేక్ ఇమామ్ సాబ్,మాజీ సర్పంచ్ లక్ష్మన్న, విద్యాసాగర్,గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: డీఎస్సీ 2025 ద్వారా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన ఉపాధ్యాయులకు మంగళవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది. మండలానికి 7 మంది ఉపాధ్యాయులు రాగా అందులో ఇద్దరు అంతర్ జిల్లాల బదిలీల్లో వచ్చారు. మిగతా ఐదుగురు తాజా డీఎస్సీలో అవకాశం లభించింది. వీరికి సాధర స్వాగతం పలికిన మండల విద్యాశాఖ అదికారులు శివప్రసాద్, రామాంజనేయరెడ్డి సత్కరించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఉపాధ్యాయులు విద్యా శాఖకు సంబంధించిన విధులు నిర్వర్తించడంతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధన చేయాలని వారు సూచించారు.

వికసిత్ భారత్ గోడపత్రాలు విడుదల

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగివేమన యూనివర్సిటీ జాతీయ సేవా పథకము ఆధ్వర్యంలో యూనివర్సిటీ అనుబంది కళాశాలలో, యూనివర్సిటీ కాలేజ్‌లో బాగా సేవలందించిన ప్రోగ్రాం ఆఫీసర్స్‌కి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కి కాలేజీ ప్రధాన ప్రధాన ఆచార్యులకి సత్కరించడం కోసము వై సెన్సార్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, ఇన్చార్జ్ రిజిస్టర్ ప్రొఫెసర్ పి.పద్మ, ఎన్ ఎస్ ఎస్ ఎల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్ వెంకట్రామిరెడ్డి యూనిట్ నైన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కృష్ణారావులు కలిసి బెస్ట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బెస్ట్ ప్రిన్సిపల్స్ లిస్ట్ ని ప్రకటించారు త్వరలో వీళ్ళందరికీ 16-10-2025 రోజున సత్కరిస్తామని ప్రోగ్రాం కోఆర్డినేటర్ తెలిపారు., వికసిట్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ 20 26 క్విజ్ లో అందరూ వాలంటీర్స్ వాట్ స్పెషల్ చేయవలసిందిగా కోరారు. అందరూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మై భారత్ పోర్టల్ రిజిస్టర్ చేయవలసిందిగా ఆదేశించారు. మై భారత్ గోడ పత్రాలను విడుదల చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఈనెల 8న కడప జిల్లా పోరుమామిళ్లలో జరిగిన అండర్ 19 ఎస్ జిఎఫ్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండ్ బేస్ బాల్‌లో, 12న కోడూరులో జరిగిన కబడ్డీ అండ్ క్రికెట్‌లో, 13న రాయచోటి ఎరియాలోని చిన్నమండెంలో జరిగిన వాలీబాల్ పోటీలలో రైల్వేకోడూరు ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనుబరిచి విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎస్వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎన్ శ్రీనివాసులు తెలిపారు. గెలుపొందిన 19మంది విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు డైరెక్టర్ వసుంధర,పిఇటి పుల్లారావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మెడల్స్‌తో అబినందించారు.

మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం

- దేశ భవిష్యత్తును కృంగదీసే మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం
- నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో యాంటి
- డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమంలో వక్తల పిలుపు

విశాలాంధ్ర-కడప: కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, సమాజం లోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించు వారి వివరాలను పోలీస్ శాఖ కు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో కడప నగరంలోని నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలు ఏడి డిసబిలిటీ కృష్ణ కిషోర్, కళాశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల సమీప ప్రాంతాలలో కానీ మీరు నివసించే చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లు గుర్తించినా లేదా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. పోలీసు యంత్రాంగం గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాలు ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పేలా పోలీస్ శాఖకు సహకరించి యువత బంగారు భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియచేస్తానని డిగ్రీ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎన్.సి.సి ఎ.ఎస్.ఐ మల్లయ్య, ప్రిన్సిపాల్ కె. సూర్యనారాయణ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఎస్. శ్రీవాణి, అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థినులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలలో విజేతలు అనంతరాజుపేట విద్యార్థులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలోని అనంతరాజుపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు అనేక బహుమతులు సాధించారు. అండర్ 17 గేమ్స ఖోఖో విభాగంలో బాలికలు విన్నర్స్, బాలురు రన్నర్స్,అండర్ 14 లో బాలికలు,బాలురు విన్నర్స్,అండర్ 17 కబడ్డీ విభాగంలో బాలికలు విన్నర్స్, వాలీబాల్ విభాగంలో బాలురు విన్నర్స్,బాలికలు విన్నర్స్, అండర్ 14లో బాలికలు విన్నర్స్, అథ్లెటిక్స్ 100 మీటర్స్ అండర్ 17 విభాగంలో బాలికలు 9 తరగతి లాస్య మొదటి స్థానం,మూడవ స్థానంలో లాహరి, అండర్ 17లో 400 మీటర్స్ మొదటి స్థానంలో భార్గవి,లాస్య,అండర్ 17 షాట్ పుట్ విభాగంలో మూడవ స్థానంలో 10 వ తరగతి ధరణి,అండర్ 14 బాలికల విభాగంలో మొదటి స్థానంలో 9 తరగతి విద్యార్థిని ఆర్ శృతి,అండర్ 17 లో బాలుర విభాగంలో మూడవ స్థానంలో 10 తరగతి విద్యార్థి కిషోర్,అండర్ 14 జావెలిన్ విభాగంలో మొదటి స్థానంలో 7 తరగతి విద్యార్థి పూర్ణసాయి, రెండవ స్థానంలో 7 వ తరగతి వాసు,అండర్ 17 బాలుర విభాగంలో రెండవ స్థానంలో 10 తరగతి విద్యార్థి కిషోర్,బాలికల విభాగంలో మూడవ స్థానంలో 10 తరగతి విద్యార్థి ధరణి తదితరులు ప్రతిభ కనబరిచి విజయం సాధించారని తెలుగు మాష్టారు సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి అధ్యక్షతన విజేతలను అబినందించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పిడి సుదర్శన్ రెడ్డి, హిందీ కుమార్, నాగేంద్ర,సుధ, ప్రకాష్, రాజు నాయక్, రత్నం,శరత్ బాబు, మాధవరావు తదితరులు పాల్గొని అబినందించారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్సై మొహమ్మద్ అలీ హెచ్చరించారు. మంగళవారం నూలివీడు, గాలివీడులో మొత్తం 3 షాపులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను రూపొందించిందని తెలిపారు. మద్యం కొనుగోలు దారులు తప్పనిసరిగా బాటిల్‌ను సరిచూసుకోవాలని, షాపులో డ్యూటీలో ఉన్న వ్యక్తి ప్రతి బాటిల్‌ను స్కాన్ చేసి ఇవ్వాలని సూచించారు. అంతేకాక, వారి మొబైల్ ఎప్పుడూ ఆన్‌లో ఉంచుకోవాలని సూచించారు. అనుమానం కలిగితే వెంటనే 14405 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన వైయస్ మంజుల రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బంధువు అయిన వైఎస్ మంజుల రెడ్డికి గుంటూరు జిల్లా విజ్ఞాన్ యూనివర్సిటీ(వీఎస్ఎఫ్టీఆర్) గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వైఎస్ మంజుల రెడ్డి ఇంగ్లీష్ లిటరేచర్లో నార్త్ ఈస్ట్ ఇండియా నుంచి ముగ్గురు రైటర్స్ను తీసుకుని ఈకోస్ అక్రాస్ జనరేషన్స్ అనే అంశంపై రీసెర్చ్ చేశారు.మన పూర్వీకులు ఎలా ఉండేవారు, ప్రస్తుతం మనం ఎలా ఉన్నాం, ఫ్యూచర్లో మన జనరే షన్ ఎలా ఉండబోతుంది. ఈ డిఫెరెన్స్ను ఎలా ఫిలప్ చేయాలి, తద్వారా గొడవలు, ఇతర అంశాల నివారణ ఎలా ఉండవచ్చుననే అంశాలపై వైఎస్ మంజులరెడ్డి, రీసెర్చ్ చేయడం జరిగింది. ఇందుకుగానూ విజ్ఞాన్ యూనివర్సిటీ ఆమెకి గౌరవ డాక్టరేట్ను ఈనెల 7వ తేదీన డిక్లరేషన్ చేయడం జరిగింది. డాక్టరేట్ రావడంతో మంజులా రెడ్డికి పలువురు బంధువులు వైఎస్ఆర్సిపి నాయకులు అభినందనలు తెలిపారు.

చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-మైలవరం: టిడిపి నేత మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ల నారాయణరెడ్డి జమ్మలమడుగు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 13మందికి 9,45,642 రూపాయల చెక్‌లను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ బాధితులకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతోనే సీఎం సహాయ నిధి నుంచి చెక్కులను పంపిణి చేయడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా సీఎం సహాయ నిధికి కోసం పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. చెక్కుల అందుకున్న వారు మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాస్థాయి పోటీలకు గౌతమ్ పాఠశాల విద్యార్థినీలు

విశాలాంధ్ర-గాలివీడు: ఎస్జీఎఫ్ఐ పోటీల్లో వాలీబాల్ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి పోటీలకు గౌతమ్ పాఠశాల విద్యార్థినీలు లాస్య ప్రియ, కావ్యశ్రీ, ఆల్ఫీజా ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం సైజు థామస్, షింటో ఇమ్మనుయల్ తెలిపారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ చిన్నమండెంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ అండర్-19 విభాగ పోటీల్లో తమ విద్యార్థినీలు ప్రతిభ కనబరచి జిల్లాస్థాయికి ఎంపికవ్వడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, వ్యాయామ ఉపాధ్యాయుడు పవన్ కుమార్ నాయక్ విద్యార్థినీలను అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని భాగంపల్లి సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు వివరాల్లోకి వెళ్తే రెండు ద్విచక్ర వాహనాలు బాగంపల్లె సమీపంలో ఢీకొన్నాయి.ఈ సంఘటనలో షేక్ గఫూర్ (65), షేక్ రహజాన్ (60) అనే ఇద్దరు భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు సమాచారం చేరవేయడంతో 108 సిబ్బంది ప్రసాద్ రాజు ప్రథమ చికిత్స చేసి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది ఈ.ఎం.టి ప్రసాద్ రాజు,పైలెట్ ప్రసాద్ తెలిపారు.

ఆర్టీసీ ఆదాయం రూ.2లక్షల 85వేలు

విశాలాంధ్ర-రాజంపేట: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు ద్వారా మంగళవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఆవరణంలో నిర్వహించిన వేలం పాటలో ఆర్టీసీకి రూ 2 లక్షల 85 వేలు ఆదాయం వచ్చినట్లు మదనపల్లి ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ డిపో ఆవరణంలో 13 వాహనాలకు వేలం పాట నిర్వహించామన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి నిబంధనలు తెలియజేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, ఆర్టీసీ సిఐ కన్యాకుమారి సిబ్బంది పాల్గొన్నారు.